నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం ఆగస్టు 23,2024 www.navatelangana.com

1000 మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం

నవ తెలంగాణ- నార్కట్ పల్లి



మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమలో భాగంగా క్లీన్ హెూమ్-గ్రీన్ హెూమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో గురువారం ఏపీ లింగోటం గ్రామస్తుల, ఉపాధ్యాయుల,విద్యార్థుల సహకారంతో వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీడీవో బి సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆదిమల్ల మణిరాజును అభినందించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెపల్లి కాశయ్య, ఉపాధ్యాయులు వినోద, ఎఫ్సీబా,వై సత్యనారాయణ, ఆర్ సత్యనారాయణ, డి భాస్కర్, పద్మావతి,పంచాయతీ సెక్రెటరీ సైదిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ అశోక్ , ఫీల్డ్ అసిస్టెంట్ రాణి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాలగూడ ఏడీఏ గా దేవ సింగ్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ డివిజన్ నూతన ఏడిఎగా దేవ సింగ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన నాగమణి భూసార పరీక్ష కేంద్రానికి బదిలీ అయ్యారు. ఆయనకు వ్యవసాయ అధికారులు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో ఉండి రైతులకు వారికి వచ్చే సమస్యలను ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డీ.సైదా నాయక్ మాడులపల్లి మండల వ్యవసాయ అధికారి శివకుమార్ పాల్గొన్నారు.

రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ సర్కార్ మోసం

- చెప్పేది కొండంత చేసింది గోరంత
- వందశాతం రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలి
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ సర్కారు రైతులకు మోసం చేసిందని, చెప్పేది కొండంత చేసింది గోరంత మాత్రమేనని వందశాతం రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. బీఆర్ఎస్ పిలుపుమేరకు గురువారం ఆర్డీవో కార్యాలయం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో కేవలం 40 శాతం మంది రైతన్నలకు కూడా పూర్తి స్థాయిలో రుణమాఫీ అందలేదని ఆరోపించారు. అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలన్నారు.. అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు తెచ్చిన నిధులు తప్ప ఒక లక్ష రూపాయలు అయిన తెచ్చి ఉంటే నేను దేనికైనా సిద్ధం అన్నారు. అంతకుముందు తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారుఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, డిసిఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఉద్యమ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, మాజీ ఏఎంసి ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, కుందూరు వీరకోటి రెడ్డి, జొన్నలగడ్డ రంగా రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య పాల్గొన్నారు.



దేవరకొండ

దేవరకొండ : రైతులకు వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ సర్కార్ రైతులను, ప్రజలు, దేవుళ్లను మోసం చేసిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలనే డిమాండ్ చేస్తూ గురువారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కేవలం పావలా వంతుకూడా మాఫీ చేయలేదన్నారు. ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.49వేల500 కోట్ల రుణాలు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని, క్యాబినెట్లో రూ.31వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్లో రూ.26వేల కోట్లు కేటాయించారన్నారు. ఇప్పటి వరకు రూ.17 వేల933కోట్లు విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం రూ.7వేల500కోట్లు మాత్రమే వేసిందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పి సాయంత్రం బ్యాంకర్స్ మీటింగ్లో మాత్రం రూ.7వేల500కోట్లు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్డీఓ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పిఎసిఎస్ చైర్మన్లు పల్లా ప్రవీణ్ రెడ్డి,మాధవరం శ్రీనివాస్ రావు,మండల అధ్యక్షులు వెల్గురి వల్లపు రెడ్డి,రాజినేని వెంకటేశ్వర రావు,రమావత్ దస్రు,ముక్కమల్ల బాలయ్య, గాజుల ఆంజనేయులు,మాధవరం జనార్దన్ రావు,మునగాల అంజి రెడ్డి,ఆరేకంటి రాములు,బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తూలిసిరామ్,గెలమోని శ్రీను,రమావత్ రమేష్,వాడిత్య బాలు,తదితరులు పాల్గొన్నారు.

చండూరు : అర్హులైన రైతులందరికీ రుణమాఫి



చండూరు

వర్తింపజేయాలని బీఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం అందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలంటూ స్థానిక చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కొరకు రైతు రుణమాఫీ కోసం ఇక్కడ పోరాడుతుంటే,ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే మాత్రం ఢిల్లీలో మంత్రి పదవి కోసం పోరాడుతున్నాడని అన్నారు. ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇవ్వాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేకుంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల వెంకన్న, మండల అధ్యక్షుడు పాటలు వెంకన్నపట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు, గుర్రం వెంకటరెడ్డి, కౌన్సిలర్ కోడి వెంకన్న, మునుగోడు నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్ మండలాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నల్లగొండక్లాక్టవర్ : పిలుపుమేరకు అర్హులైన



నల్లగొండక్లాక్టవర్

రైతులందరికి రుణమాఫి వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలోఎమ్మెల్సీ కోటిరెడ్డితో కలిసి గురువారం గడియారం సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 17 కోట్ల రుణమాఫీ మాత్రమే జరిగినదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నన్నాదరు. గతంలో 30 వేల కోట్ల రూపాయల అవసరమని రైతు రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు 17,000 కోట్ల రూపాయలు మాత్రమే రుణమాఫీ చేశారని తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చే విధంగా అనేక పోరాటాలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా సిద్దిపేటలో బి ఆర్ఎస్ పార్టీ ఆఫీస్ పైన కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడి చేయడం హేయమైన చర్యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి మాలే శరణ్య రెడ్డి కరీం పాషా బక్క పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : రైతు రుణమాఫీపై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు గురువారం స్థానిక తహసిల్దార్



నకిరేకల్

కార్యాలయం ముందు నియోజకవర్గానికి చెందిన రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ కి కొత్తేమి కాదన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పింది 40 వేల కోట్లు, కేబినెట్ లో చెప్పింది 30 వేల కోట్లు కాగా మొన్న ప్రకటించింది మాత్రం 17,900 కోట్లు అన్నారు. ఇప్పటివరకు రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు మాత్రమేనని దుయ్యబట్టారు. కేవలం 22 లక్షల రైతులకు మాత్రమే లబ్ధి చేకూరిందని మిగతా రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, తరాల బలరాం, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, నాయకులు సందినేని వెంకటేశ్వరరావు, కొప్పుల ప్రదీప్ రెడ్డి, పెండెం సదానందం, సిలువేరు ప్రభాకర్ దైద పరమేశం, చెరుకు వెంకటాద్రి, తక్కెళ్ళపల్లి ప్రభాకర్ రావు, యానాల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రైతు రుణ మాఫీ పై నిబంధనలు ఎత్తివేయండి

- తెలంగాణ మహిళ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

రైతు రుణమాఫీ పై ఉన్న నిబంధనలు ఎత్తివేయాలని తెలంగాణ మహిళ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల డిమాండ్ చేశారు గురువారం స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులందరికీ రూ.2 లక్షల బ్యాంకు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. రుణమాఫీకి అనేక నిబంధనలు పెట్టి 60శాతం రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. దరఖాస్తుల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయలు బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా నాయకులు యనాల కృష్ణ రెడ్డి, బిచినే పల్లి ప్రకాష్ రావు, ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మర్రి వెంకటయ్య, వెంకటరమణ రెడ్డి, నాయకులు ఆకుల భాస్కర్, గింజల లక్ష్మి,మల్లమ్మ, పరమప్ప, లక్షినర్సు, జమదగ్ని, వెంకన్న, భిక్షంరెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

త్వరలోనే ఆయకట్టు రైతులందరికీ సాగునీరు

- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఉదయసముద్రం రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టు రైతులందరికీ త్వరలోనే సాగునీరు వస్తుందని, అందువల్ల రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సాగు నీరు వచ్చే ఇన్ ఫాల్ రెగ్యులేటర్ ను అలాగే ఉదయ సముద్రం నుండి నీరు బయటకు వెళ్లే ఔట్ ఫాల్ రెగ్యులేటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కంపల్లి రిజర్వాయర్ హై లెవెల్ కెనాల్ ద్వారా ఉదయ సముద్రంలోకి నీరు వస్తుండగా, ఉదయసముద్రం నుండి డి-39, డి-40 ద్వారా ఆయకట్టు భూములకు కెనాల్ ద్వారా నీరు వెళ్ళటాన్ని కలెక్టర్ పరిశీలించారు. డి-39 కింద 10 వేల ఎకరాలు, డి-40 కింద 27 వేల ఎకరాలు సాగు అవుతుండగా, నీటిమట్టం పెరిగిన తర్వాత కింది భాగంలో ఉన్న అన్ని చెరువులను, కుంటలను నింపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ లో సరిపోయినంత నీరు ఉన్నందున రైతులు ఎవరు తొందరపడి సాగునీటిని మళ్లించవద్దని కోరారు. హై లెవెల్ కెనాల్ కింద మూసి రివర్ కింది భాగంలో ఉన్న డి -55 వరకు నీరు అందించే ప్రయత్నాన్ని చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఉదయ సముద్రం కింద ఉన్న ఆయకట్టు రైతులు అందరికీ సాగునీరు వస్తుందని, అందువల్ల ఎవరు ఆందోళన చెందవద్దని, తొందరపడి నీటిని మళ్లించు కోవద్దని పునరుద్ఘాటించారు. కలెక్టర్ వెంట ఈఈ లు జి .శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రావు, డిఈ ఆనందరావు, ఏఈలు, లస్కర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, తదితరులు ఉన్నారు.

చేనేత కార్మికుల ఆత్మహత్యలను నివారించాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్

నవతెలంగాణ-నల్లగొండ క్లాక్టవర్



వస్త్రాలు అమ్ముడుపోక చేనేత కార్మికులకు పని లేక అప్పుల పాలై జరుగుతున్న ఆత్మహత్యలను నివారించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్లి డిమాండ్ చేశారు. గురువారం దొడ్డి కొమరయ్య భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చండూర్ లో ఉపాధి కోల్పోయి అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న పులిపాటి అంజయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల చేనేత కార్మికులు నేసిన బట్టలకు మార్కెట్ లేక తద్వారా ఉపాధి కోల్పోయి అప్పుల పాలవుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు పదిమంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఆత్మహత్యల నివారణ కోసం చేనేత కార్మికులను ఆదుకోవడం కోసం పేరుకపోయిన వస్త్రాల నిలువలను కొనుగోలు చేయాలన్నారు. చేనేత భీమా వయసుతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. చేనేత మిత్ర ,త్రిఫ్ట్ పండు, చేనేత బీమా గత ప్రభుత్వం ఆపివేసిందన్నారు. వాటిని కొనసాగించాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరుసార్లు చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కమీషనర్ శైలజ రామయ్యార్ వివిధ అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అధికారులు, మంత్రులు చేనేత సంఘాలతో చర్చలు జరిపి నిధులు కేటాయించి గత పథకాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చేనేత కార్మికుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చేనేత కార్మికుల వృత్తి రక్షణ కార్మికుల సంక్షేమం ఉపాధి అవకాశాల పెంపు కోసం కృషి చేయాలని ,లేనియెడల తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, గంజి నాగరాజు, కర్నాటి శ్రీరంగం, చండూరు పట్టణ అధ్యక్షులు తిరందాస్ శ్రీను పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-మర్రిగూడ



డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ఆమోదించాలని కోరుతూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం రెండో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో దుర్భిక్షానికి గురిఅయ్యే మునుగోడు,దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు ఇవ్వడంలో పాలక పార్టీలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు.అత్యధిక ఫ్లోరిన్ ఈ ప్రాంతాలలోనే ఉన్నదని దీని వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్యాన్ని గురి అవుతున్నారని అన్నారు.సాగునీరు లేక పోవడంతో భూములు బీడులుగా మారి కూలి పనుల కోసం ఈ ప్రాంత ప్రజలు పట్టణాలకు వలసలు పోతున్నారన్నారు. మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని పలు సందర్భాలలో చెప్పిన కేసీఆర్ సాగునీరు అందించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేశారన్నారు.2015 లో పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన జీవో ఎంఎస్ నెంబర్ 105 విడుదల చేశి,డి పి ఆర్ ఆమోదించి ఆగమేఘాల మీద పనులను పూర్తి చేయించారని,అదే సంవత్సరంలో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా డిండి ఎత్తిపోతల పథకంకు జీవో ఇచ్చిన పనులు నేటికి పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ప్రభుత్వం సింగరాజుపల్లి, గొట్టిముక్కుల, చింతపల్లి, శివన్నగూడ రిజర్వాయర్ లకు పర్యావరణ అనుమతులతో డీపీఆర్ ఆమోదించి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీలకంఠం రాములు,కొట్టం యాదయ్య, నీలకంఠం యాదయ్య, చేపూరి రాంబాబు,ల పంగి పాపమ్మ, వెంకటమ్మ, లపంగి అశోక్,గడగోట్టి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో అడిషనల్ కలెక్టర్ తనిఖీ

- గదులు, పరిసరాలు పరిశీలన



నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర ప్రభుత్వాస్పత్రిని గురువారం లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ తాల్లూరి పూర్ణచంద్ర ఆకస్మికంగా తనిఖీ చేసి సుమారు గంటపాటు ఓపి సేవలు, ఆన్ లైన్ రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ఆగస్టు నెలలో ఇప్పటివరకు ఎన్ని ఓపీలు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన త్రాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. ల్యాబ్ విభాగాన్ని తనిఖీ చేసి టి-హబ్కి పంపే డయాగ్నోస్టిస్ పరీక్షల రికార్డును కలెక్టర్ పరిశీలించారు. అక్కడికి వచ్చిన రోగులను ఒక్కొక్కరిని ఎందుకు వచ్చారో అడిగి తెలుసుకున్నారు. వారంతా గ్రామాల్లో కుక్కలు, కోతులు విపరీతంగా వున్నాయని వాటి బారినుంచి ప్రజలను కాపాడాలని అక్కడికి వచ్చిన రోగులు కోరారు. పాఠశాల విద్యార్థులు ఆస్పత్రికి రాగా ఏస్కూల్లో చదువుతున్నారని అడుగగా పెద్దవూర జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల అని విద్యార్థులు చెప్పగానే మీఉపాధ్యాయులు సమామయానికి స్కూల్ కి వస్తున్నారా, విద్యాబోధన బాగా జరుగుతుందా అని అడిగి తెలుసుకున్నారు. పాల్తీ తండాకు చెందిన గిరిజన రైతులు డిస్ట్రిబ్యూటరీ 8,9 కాలువకు నీళ్లు రావడం లేదని చెప్పగా ఏఎంఆర్పీ మూడు మోటార్ల లో ఒక మోటార్ కాలిపోయింది. ఈనెల 28 వరకు మర్మమ్మత్తులు చేసి కాలువ చివరిరైతులకు నీళ్లు అందిస్తామని రైతులతో చెప్పారు. అనంతరం ఆస్పత్రి బయట, చుట్టు పక్కల పరిశీలించారు. వాటర్ ట్యాంక్ చుట్టు వున్న ఏపుగా పెరిగిన గడ్డి మొక్కలు, పిచ్చి మొక్కలు తొలగించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సంబంధదిత తెలిపారు.ఆయన వెంట ఎంపిడిఓ ఉమాదేవి, సూపరింటెండెంట్ హఫీజ్ ఖాన్, వైద్యాధికారి నగేష్, కార్యదర్శులు విజయ్ కుమార్, ముంతాజ్,రవీందర్ రెడ్డి, నాగిరెడ్డి,పీహెచ్ సీ సూపర్వైజర్ సువర్ణ కుమారి,మురళీ, స్టాఫ్ నర్సు, తదితరులు ఉన్నారు.



దేవాదాయ భూముల పరిశీలన

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

మండల పరిధిలోని దేవాదాయశాఖ చెందిన భూములను కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే అనిత తహసీల్దార్లు ఎం విజయలక్ష్మి కె గిరిధారు గురువారం పరిశీలించారు. నార్కట్ పల్లి మండలం లోని దేవస్థాన భూముల మీద సర్వే చేయించేందుకు ముందుగా ఫీల్డ్ వెరిఫికేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ పరిశీలకులు సుమతి శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహాధికారి ఎస్ నవీన్ , శ్రీవారి జాల వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి , ఇన్చార్జి మేనేజర్ అంబటి నాగిరెడ్డి ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొండ మల్లేపల్లి, చందంపేట మండల పరిధిలోని అధికారులతో



నిర్వహించిన సమావేశంలో ఆయన అధికారులు ఆదేశించారు. గ్రామాలలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు ద్వారా నీటి సరఫరా చేయాలని, గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకులు ద్వారా నీటిని అందించాలని అధికారులను కోరారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి గ్రామాలలో ఉండే బోర్వెల్స్ హ్యాండ్ పంప్స్ పనితీరు పరిశీలించాలన్నారు.పనిచేయని బోర్వెల్స్ హ్యాండ్ పంప్స్ ను మరమ్మత్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అయా మండలాల ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో డీఈఓ తనఖీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం దామరచర్ల కు జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి వారీగా విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. ఉపాధ్యాయులకు పీరియడ్ వారీగా పాఠ్యప్రణాళికలు సిద్ధపరిచి బోధనా అభ్యసన ప్రక్రియలతో తరగతి గదులకు హాజరుకావాలని ఆదేశించారు. ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డుల ద్వారా డిజిటల్ పద్ధతిలో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని తద్వారా బాలికలు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు. మధ్యాహ్న భోజనం వంటశాలను పరిశీలించి మెనూ ఖచ్చితంగా అమలు పరచాలని వంటశాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీర్ సతీష్ ను కోరారు. అనంతరం ఆదర్శ పాఠశాల బొత్తల పాలెం బాలికల వసతి కేంద్రాన్ని పరిశీలించి స్టాక్ రిజిస్టర్, వంటశాల పరిసరాలను పరిశీలించి శుభ్రపరుచుకోవాలని తెలిపారు. వర్షాకాలం పాఠశాల ఆవరణల ముందు నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రత్యేక అధికారిని ఆదేశించారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఏం బాలాజీ నాయక్, ప్రత్యేక అధికారిని ఎన్.అరుణ ఉన్నారు.

ప్లేస్మెంట్ డ్రైవ్ లో 70 మందికి ఉద్యోగాలు

నవతెలంగాణ-నార్కట్పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్ , మ్యాజిక్ బస్సు సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్ కి 170 మంది ఆశావాహులు హాజరు కాగా 70 మందికి ఉద్యోగ అవకాశం కల్పించినట్టు డైరెక్టర్ వై.ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రూపులకు సంబంధించిన , యు జి, పీజీ ,బీటెక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో ఐటీ, నాన్ ఐటిలలో ఉద్యోగా అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐటి కి సంబంధించి ఇన్వెస్మెంట్ ప్రవేట్ లిమిటెడ్., ఇన్ఫో సర్వీసెస్ ప్రవేట్ లిమిటెడ్., ఆస్పరి సాఫ్ట్వేర్ , నాన్ ఐటిలలో జెన్పాక్ట్ %a% టెక్ మహీంద్రా సంస్థలు పాల్గొన్నాయి.. ఈ కార్యక్రమములో శివప్రసాద్ , నవీన్, భారత్, శశిధర్ తదితర కంపెనీల హెచ్ ఆర్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
శుక్రవారం | ఆగస్టు 23, 2024 | www.navatelangana.com

మండల వ్యవసాయ అధికారిగా నాగేశ్వరరావు



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం నూతన వ్యవసాయ అధికారిగా చందలూరి నాగేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు చివ్వెంల మండలానికి బదిలీగా వెళ్లడంతో డిండిలో పని చేస్తున్న నాగేశ్వరరావు ఇక్కడికి బదిలీగా రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఏ సమస్యలున్న, రైతుల రుణమాఫీపై ఎలాంటి సమస్యలున్న తమకు ఫిర్యాదు చేయాలని, రైతులకు అండగా ఉండి సమస్యలు తీరుస్తామని తెలియపరచారు.

ప్రభుత్వ పాఠశాలలో ఔషధ మొక్కల పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో స్కూల్ ఎర్త్ క్లబ్ యంగ్ ఎర్త్ లీడర్ కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో సి జి ఆర్ జిల్లా బాధ్యులు మామిడి శంకర్ పాల్గొని ఔషధ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణకు మొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పెంచే బాధ్యతను తీసుకోవాలన్నారు వివిధ రకాల మొక్కలను ఈ సందర్భంగా ఆయన పరిచయం చేసి భావితరాలకు అవి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు విద్యార్థులకు మొక్కలపై అవగాహన పెంపొందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్లాలీఫ్ యంగ్ ఎర్త్ లీడర్ సభ్యులు జనార్దన్ రెడ్డి జయప్రద విజయలక్ష్మి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ రగడ...

కాంగ్రెస్ ,బీఆర్ఎస్‌ల మధ్య ఉద్రిక్తత

- రణభూమిగా మారిన తిరుమలగిరి మండల చౌరస్తా
- బీఆర్ఎస్ ధర్నాశిబిరంపై కోడిగుడ్లు, రాళ్లు, బాంబులతో కాంగ్రెస్‌కార్యకర్తల దాడులు
- కొంతమందికి స్వల్ప గాయాలు
- బస్సు ప్రయాణికులు తప్పిన ప్రమాదం
- బాధితులను పరామర్శించిన మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గురువారం రణ భూమిని తలపించే మాదిరిగా ఒకరిపై ఒకరు రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేసుకున్నారు. రైతు రుణమాఫీని పూర్తిగా మాఫీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గురువారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఆ పార్టీ తలపెట్టిన రుణం పేరుతో నిర్వహించిన ధర్నా రణభూమిగా మారింది. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. అంతకుముందే తెలంగాణ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ధర్నా కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



ప్రసంగిస్తుండగా పది సంవత్సరాలపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించగా ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రాళ్లు ,కోడిగుడ్లు, టమాటాలు, బాంబులు (టాపాసులు)తో బీఆర్ఎస్ శిబిరంపై విసిరివేశారు. భారీ కేడ్లను తన్నుకొని రావడానికి ప్రయత్నించడంతో నాగారం సీఐ రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నిలిపివేశారు. దీంతో బీఆర్ఎస్ శిబిరం వైపు కొంతమంది వ్యక్తులు రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలు వేయడంతో ఒక్కసారిగా భయానక వాతావరణం ఏర్పడింది. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని అక్కడ బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు భయాందోళనలతో అటు ఇటు పరుగులు తీశారు. హైదరాబాదు నుండి



వెళ్తున్న రెండు బస్సులకు పెద్ద ప్రమాదం తప్పింది. నాగారం సీఐ రఘువీర్ రెడ్డి తిరుమలగిరి ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో ఆందోళనకారులను అడ్డుకొని బస్సులకు ప్రమాదం జరగకుండా అక్కడి నుండి పంపించేశారు. గుర్తు తెలియని వ్యక్తులు రువ్విన కోడిగుడ్లతో బస్సు అద్దాలకు తగిలిన ఎలాంటి ప్రమాదం జరగలేదు. అనంతరం ఇరు వర్గాల నినాదాలు ఘర్షణలు తోపులాట బాణా సంచాలు, కోడుగుడ్లు, రాళ్లు వేసుకోవడంతో ఆ ప్రాంతమంతా రణ భూమిగా మారి ఏ క్షణాన ఏం జరుగుతుందని భయాందోళన చెందారు. కాంగ్రెస్ కార్యకర్తలు, బీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లు కోడిగుడ్లు రువ్వు కోవడంతో పోలీసులు అక్కడ ఉన్న టెంట్లు ఖాళీ చేయించి బీఆర్ఎస్ వారిని అక్కడి నుండి పంపించేశారు. గుర్తుతెలియని వ్యక్తులు వేసిన రాళ్లతో కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి. కాగా సూర్యాపేట డీఎస్పీ రవి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు రుణమాఫీ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం అక్కడి నుండి వెళ్లిపోయారు.

బాధితుల పరామర్శ

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య జరిగిన దాడిలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు కార్యకర్తలు పెరుమాండ్ల పురుషోత్తం పొదిళ్ల అంజయ్యలకు గాయాలు కాగా సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తిరుమలగిరి కి చేరుకొని హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతులకు మద్దతుగా అన్ని నియోజకవర్గాలలో శాంతియుతమైన పద్ధతులలో ధర్నా నిర్వహించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండగడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా రెండు లక్షల వరకు ఉన్న రుణాలు అన్ని మాఫీ చేయాలన్నారు. గతంలో రేవంత్ రెడ్డి డిసెంబర్ 9న నాడే మాఫీ చేస్తానని చెప్పి మాటతప్పి నెలల వాయిదాలు పెట్టుకుంటూ చివరిగా పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కొరకు దేవుళ్ళపై కూడా ఒట్టు పెట్టి భద్రాద్రి రాముల వారి సాక్షిగా వైరాలో సభ పెట్టి రైతులందరికీ పూర్తిగా అని చెప్పడం పూర్తిగా అబద్ధమన్నారు. దేవునిపై ఒట్టు వేసి దేవున్ని కూడా మోసం చేశారని, దేవుళ్లాంటి రైతాంగాన్ని కూడా మోసం చేశారని అన్నారు. ఆగస్టు 15 కల్లా మొత్తం రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇంకా 17 లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉందని మంత్రులు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. రైతుల పక్షాన నిలబడి రుణమాఫీ చేయాలని శాంతియుతంగా ధర్నా చేస్తుంటే దుర్మార్గంగా రాళ్లతో, గుడ్లతో దాడులు చేయడం, బాంబులు వేయడం సరికాదన్నారు. ఇలాంటి చిల్లర దాడులకు చిల్లర వేషాలకు భయపడేది లేదన్నారు. ఇది ప్రత్యక్షంగా ప్రభుత్వం చేయించిన పనే అన్నారు. జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరు ఎవరు కూడా తొందరపడకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కేసులు పెట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ



ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, ఎస్.ఎ.రజాక్, కొమినేని సతీష్ కుమార్, కల్లేట్లపల్లి శోభన్ బాబు,కందుకూరి బాబు నాని, నాగార్జున, తదితర బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన లేదు

- తిరుమలగిరి దాడి సంఘటన పై విచారణ చేయాలి
- మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు కూడా రుణమాఫీ పై స్పష్టమైన ప్రకటన చేయలేదని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ లో రుణమాఫీ అందరికి వర్తింపజేయాలని కోరుతూ నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చెయ్యని రుణమాఫీకి కాంగ్రెస్ ప్రచారాలతో డంబాచారాలకు పోతుందని విమర్శించారు. రుణమాఫీ పై రైతులు స్వచ్ఛందంగా ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు.స్వయానా మంత్రులే పూర్తిస్థాయిలో మాఫీ కాలేదని చెబుతున్నా ప్రభుత్వం కవరింగ్ చేస్తుందని ఎద్దేవా చేశారు.రైతాంగానికి న్యాయం జరిగే వరకు ఎన్ని దాడులు చేసినా పోరాటం ఆగదని స్పష్టం చేశారు. హామీ అమలు మరిస్తే ప్రజలు కాంగ్రెస్ ని వదిలిపెట్టరని హెచ్చరించారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న తిరుమలగిరి బీఆర్ఎస్ శిబిరం పై కాంగ్రెస్ చేసిన దాడిని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రేవంత్ డైరెక్షన్లోనే బీఆర్ఎస్‌పై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారన్నారు.. హామీల అమలు విఫలం కప్పిపుచ్చుకునేందుకే దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసాలు బయటపడకుండా ఉండేందుకు హింసను ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. పోలీసుల సమక్షంలోనే శిబిరాన్ని కూల్చివేశారని పేర్కొన్నారు.కాంగ్రెసుతో కలిసి పోలీసులు పనిచేస్తిన్నట్లుగా ఉందని విమర్శించారు. దాడులు చేసి రెచ్చగొట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని దాడులు చేసినా ప్రజల కోసం అనుభవించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అదేవిధంగా తిరుమలగిరి సంఘటన పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంగా ప్రజలకిచ్చిన హామీల కోసం ప్రభుత్వం పై ఖచ్చితంగా పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు,మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గండూరి ప్రకాష్,మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్,నెమ్మది భిక్షం, వైస్ ఛైర్మన్ పుట్ట కిషోర్,తాహెర్, జీవన్ రెడ్డి, సుంకరి రమేష్,కక్కిరెని నాగయ్య గౌడ్, బూర బాల సైదులు, అజీజ్,జీడీ భిక్షం, రఫీ పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- వ్యకాస జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతే



అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం మండల పరిధిలోని రాఘవపూర్ ఎక్స్ రోడ్డు గ్రామంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో గత రెండు రోజులుగా నడుస్తున్న తెలంగాణ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క కుటుంబానికి ఇల్లు నిర్మించిన పాపాన పోలేదన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని చెప్పారన్నారు ఎన్నికల ముందు 6 గ్యారంటీ ఇలా స్కీములు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ పూర్తిస్థాయిలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షలకు పైన ప్రజలకు రేషన్ కార్డులు లేక తీవ్ర యుద్ధం పడుతున్నారని అన్నారు రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీలు నీటిమట్టలుగా మారాయని విమర్శించారు ప్రజలందరికీ పౌరసరపరుల పథకం ద్వారా పేద ప్రజలందరికి సబ్సిడీపై 14 రకాల నిత్యవసర వస్తువులు అందించాలని కోరారు 60 సంవత్సరాల పైబడిన వ్యవసాయ కార్మికులకు ?7500 రూపాయల పింఛనివ్వాలని డిమాండ్ చేశారు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 12 కోట్ల ఉపాధి హామీ పెండింగ్ బిల్లును ఇప్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు రైతు సంఘం మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి కన్నెం కుమార్ స్వామి పొంగు జానయ్య భాస్కర్ జంపాల స్వరాజ్యం ఆర్ రామకృష్ణారెడ్డి గుండు సైదయ్య పి వెంకట ముత్యం వనం సోమయ్య అర్వపల్లి లింగయ్య కిన్నెర పోతయ్య బూడిద లింగయ్య చర్లపల్లి మల్లయ్య దోసపాటి శ్రీను గుగులోత్ కృష్ణ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో రూరల్ లయన్స్ క్లబ్ సూర్యాపేట వారు నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ హెల్త్ సొసైటీ డైరెక్టర్ జిల్లా ఎల్లయ్య ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 50 మంది పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఎల్లయ్య మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలిక్ డాక్టర్ పవన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-చివ్వెంల

మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి బండి పాపిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డీఎలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి కుటుంబ సంక్షేమ నిధిని ప్రారంభించి వివిధ కారణాలతో చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబాలకు వెంటనే రూ. 6 లక్షలు అందిస్తున్నామని వెల్లడించారు. సభ్యత్వ నమోదును దురాజ్పల్లి, చందుపట్ల, గుంపుల, తుల్జారావుపేట, రాంకోటి తండా, ఖాసీంపేట, మోదీన్ పురం పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె అనిల్ కుమార్, లాలు, క్రాంతి ప్రభ, శ్రీనివాస చారి, యాదయ్య, సైదా, సైమన్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోముమ్మరంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 25న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా 3వ మహాసభల విజయవంతానికి జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా సభ్య త్వనమోదు కార్యక్రమం కొనసా గుతున్నదని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాంబాబుగౌడ్, జానయ్యలు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు రాంబాబు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, నాయకులు సైదులుగౌడ్, సైదులు, ప్రవీణ్, ఉపేందర్,బిక్షం రూథర్, ప్రభు, సతీష్, సతీష్,సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



మండలంలోని కోటపహాడ్ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో గత 12 ఏండ్లుగా ఉపాధ్యాయులు గా పనిచేసి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి బదిలీ అయిన చిలక రమేష్, ఎం రాణిలను గురువారం పాఠశాలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి రవీందర్ రెడ్డి, సిహెచ్ సుధీర్ , గ్రామ పెద్దలు సతీష్ రెడ్డి, వీరయ్య ,మాల్సూర్ విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు ప్రోత్సాహం

- సకాలంలో పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అన్నీ విధాలా సహకారం అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెల్లడించారు. గురువారం జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టరేట్ లో నిర్వహించి పరిశ్రమలకు అనుమతుల కొరకు టిఎస్ ఐపాస్ కమిటీతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. డిఐపిసి, టిఎస్ ఐపాస్ కమిటీ సభ్యులతో కలెక్టర్ మాట్లాడుతూ కొత్త పరిశ్రమల స్థాపనకు కొత్తగా చేసుకున్న దరకాస్తులను పరిశీలించి సింగల్ విండో ద్వారా అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న దరకాస్తులను పరిశీలించి తక్షణమే మంజూరు చేయాలన్నారు. సంబంధిత శాఖలు ఎవరి పరిధిలోని అనుమతులు వారు సకాలంలో జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ సంబంధించిన టీ ప్రైడ్ పథకం కింద 67 యూనిట్లు మంజూరు చేస్తూ కమిటీ తీర్మానం చేయడం జరిగిందని, టీఎస్ ఐపాస్ 8 యూనిట్లకు గాను 19 అప్రూవల్ కమిటీ తో రివ్యూ చేసినట్లు తెలిపారు. ఐటి హబ్ గు రించి కలెక్టర్ టీజీఐఐసీ డిస్టిక్ మేనేజర్ నాగరాజును పూర్తి వివరాలను రెండు రోజుల్లో అందజేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆటోనగర్ సంబంధించిన పూర్తి నివేదికను రేపు సాయంత్రం కల్లా అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ మేనేజర్ టి సీతారాం, ఎల్డీఎం బాపూజీ, సిపిఓ కిషన్, ఫైర్ ఆఫీసర్ జానయ్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ ఆదిత్య ,సి టి ఓ బి యాదగిరి, డిటిసిపిఓ మాధవి, డిస్టిక్ గ్రౌండ్ వాటర్ అధికారి ఎం.బాలు ,డిటిడిఓ కే శంకర్, పి.వెంకటేశ్వర్లు, ఏడిఈబి ఉదయ భాస్కర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ బిఎస్.లత

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య పనులను జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆకస్మికంగా పరిశీలించారు. గురువారం స్థానిక 25వ వార్డులో ఆమె తనిఖీ నిర్వహించారు. డెంగ్యూ నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో డెంగ్యూ కేసులు నియంత్రణకు ఫాగింగ్, దోమల మందు స్ప్రేయింగ్, నీరు నిలువ గల ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయటం జరుగుతుందని ఆమె తెలిపారు. డెంగ్యూ నివారణలో భాగంగా పారిశుద్ధ్య అధికారులు, సిబ్బంది అప్రమతముగా ఉండి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు విధుల పట్ల అశ్రద్ధ వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. సీజనల్ వ్యాధుల పట్ల ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని ఎవరికి ఎలాంటి సెలవులు లేవన్నారు. ఇండ్లలో నీరు నిలువ లేకుండా చూసుకొని దోమలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలనీ కోరారు. సీతారాంపురంలో డెంగ్యూ వ్యాధి సోకిన ప్రాంతాలను పరిశీలించారు.రోడ్ల పక్కన, ఇండ్ల మధ్య పశువులు కట్టివేసిన ప్రాంతంలో నీరు నిల్వలేకుండా చూడాలన్నారు.పశువుల యజ మానులు పరిశుభ్రత పాటించక పోతే క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ,వ్యర్థ పదార్థాలు, ఉపయోగము లేని వస్తువులను తొలిగించుకోవాలని కోరారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ అన్నారు. ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ సత్యనారాయణ, బండ్ల రమేష్‌ల ఆధ్వర్యంలో భక్తాళపురం, నూర్జహన్ పేట, చీదెళ్ళ, గాజుల మొల్కాపురం, లింగాల గ్రామాల్లోని పాఠశాలల్లో గురువారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు చేయాలని, పెండింగ్ డిఎ లను మంజూరు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు పరచాలని, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీస్‌లో జిహెచ్ఎంలను నింపాలని, కేజీబీవీ ఉద్యోగుల బదిలీలు పరస్పర బదిలీలు కాకుండా జనరల్ బదిలీలను చేపట్టాలని అన్నారు. అవసరం ఉన్న పాఠశాలల్లో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి రాంజీ, గోపతి రామారావు పాల్గొన్నారు.

మనో సంద్రాన పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని పబ్లిక్ క్లబ్ బుక్ ఎగ్జిబిషన్‌లో ప్రముఖ రచయిత ఎన్వి రఘువీర్ ప్రతాప్ రచించిన మనోసంద్రాన అనే కవితా పుస్తకం గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది మణిపూసలు అనే కవితా ప్రక్రియలో రచయిత వ్రాయునైనది కవి రవి ప్రతాప్ మణిపూసల ప్రక్రియలో మనోసంద్రాన పుస్తకమును చాలా చక్కగా వ్రాశారు. వీరికి తెలుగులో ఎన్నో ప్రక్రియలలో కవితలు రాసిన అనుభవం కలదు. ఇటీవలనే తెలుగు విశ్వవిద్యాలయం వారి కీర్తి పురస్కారం కూడా అందుకున్నారు. తెలుగు గజల్స్ రూపాయలు నానేలు రెక్కలు మణిపూసలు అనే కొత్త కవితా ప్రక్రియలలో కవితలు చేపట్టిన అనుభవం కలదు. ఈ మణిపూసలు వీరి 16వ పుస్తకం ఈ కవిత పుస్తకం పరిచయ సభకు అధ్యక్షులుగా పుప్పాల కృష్ణమూర్తి గారు ఉన్నారు. కవులు రచయితలు సరికొండ రాజు ఎస్ఎస్ రావు బడుగుల సైదులు తుమ్మరాజా బాల సాహితీ ప్రముఖులు జానకిరామ్, సిలివేరు లింగమూర్తి పాల్గొన్నారు.

సంక్రమించని వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని ఎన్ అన్నారం ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో సంక్రమించని వ్యాధుల (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సిడి)) గురించిన అవగాహనా కార్యక్రమంలో భాగంగా బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులను కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ పూజ ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. అనంతరం వారికి మందులు వాడే విధానము, ఆహార నియమాలు వివరించారు. పద్ధతి ఆహార విషయాలలో సరైన జాగ్రత్తలు వహిస్తే సంక్రమించని వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని, సరైన జాగ్రత్తలు పాటించకపోతే (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సిడి)) సంక్రమించని వ్యాధులు ప్రాణాంతకమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ సర్వే నిర్వహించి జ్వర లక్షణాలు ఏమైనా ఉన్నాయా అని అందుకు సంబంధించిన ప్రశ్నలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మి, ఆశాలు పార్వతి, రజిత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-చింతలపాలెం



రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చే యాలని తాసీల్దార్ కా ర్యాలయం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వ హించారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మదిర సత్యానారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలు పుమేరకు రాష్ట్రంలో అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి, అధికారాన్ని పొంది, కొద్దిమంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తింపజేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ తల్లిచిత్రపటానికి పా లాభిషేకం చేసి, నిరసన వ్యక్తం చేసి, రాష్ట్రంలో ప్రతి ఒక్క రైతు కుటుంబానికి సంపూర్ణ రైతు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ చింతలపాలెం మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌మాజి మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, మాజి ఎంపీపీ కొత్తమది వెంకటరెడ్డి, మాజి వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల నాయకులు తోట శేషు, షేక్ మైబల్లి, అమరబోయిన శ్రీనివాస్, గోవింద్ రెడ్డి, అంకిరెడ్డి, సత్యానందం, దాసు బ్రహ్మం, పాల్గొన్నారు.

మున్నూరు కార్పొరేషన్‌కు రూ.2వేల కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మున్నూరు కాపు కార్పొరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా రెండు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు అన్నారు. సంగం రాష్ట్ర అధ్యక్షులు కొండ ఈయన దేవయ్య పటేల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లేపల్లి వెంకటేశ్వరరావు పిలుపుమేరకు పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మూడు నెలలు గడుస్తున్నా చైర్మన్ ఎన్నిక అనే నిర్వహి ంచలే దన్నారు. హైదరాబాదంలోని కోకాపేటలో నిర్మిస్తున్న మున్నూరు కాపు టవర్‌కు ప్రభుత్వం 100 కోట్ల రూపాయల నిధులను విడుదలచే యాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న నామినేటెడ్ పోస్టులలో మున్నూరు కాపులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు కామిశెట్టి వెంకటేశ్వర్లు శాసనాలు నాగ సైదులు తోట వీరస్వామి శ్రీనివాస్ ఆవుల వెంకటయ్య ఏ సత్యనారాయణ పాల్గొన్నారు.

'సదరం రెన్యువల్ స్లాట్ బుకింగ్ నిరంతరంగా కొనసాగించాలి'



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సదరం సర్టిఫికెట్ రెన్యూవల్ కోసం వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, వికలాంగులకు రెన్యువల్ స్లాట్ బుకింగ్ నిరంతరంగా కొనసాగించాలని కోరుతూ గురువారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో జిల్లా అసిస్టెంట్ డిఆర్‌డిఓ శ్రీనివాస్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్ష, కార్యదర్శులు సురుపంగ ప్రకాష్, వనం ఉపేందర్‌లు మాట్లాడుతూ జిల్లాలోని వికలాంగులు సదరం సర్టిఫికెట్ రెన్యువల్ కోసం ప్రతినెల మీసేవ కేంద్రాల పడిగాపులు కాసినప్పటికీ స్లాట్ బుక్ గాక వెళ్లే పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి , కోశాధికారి కొత్త లలితలు పాల్గొన్నారు.

26న క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండల పరిధిలోని నందనం గ్రామంలో తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ గురువారం ఆవిష్కరించాలని. ఈ సందర్భంగా తెలంగాణ క్రిస్టియన్ జెసి రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్స్ చైర్మెన్ జిలకర రవికుమార్, ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మెన్ కొండాపురం అందయ్యలు మాట్లాడుతూ వచ్చే నెల 26న హైదరాబాద్ బషీర్బాగు ప్రెస్ క్లబ్‌లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమకు అందేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా జేఏసీ కన్వీనర్ సిహెచ్ జాన్ జిల్లా కోఆర్డినేటర్ ఎదురుగట్ల ఆనందరావు, పాస్టర్ పౌలు, బ్రదర్ లింగస్వామి, బ్రదర్ ప్రేమ్ కుమార్, సిస్టర్ జయ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు డిమాండ్ చేశారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన రైతు నిరసన దీక్షలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గెలుపు కోసమే రెండు లక్షల రుణమాఫీఅని, సన్నాలకు బోనస్ అని ఎగనామం పెట్టిండని ఎద్దేవ చేశారు. కొత్త రేషన్ కార్డులు అడిగితే రేషన్ కార్డు నిబంధనలు, అంగన్వాడీలను, ఆశ వర్కర్లను హామీలు గుప్పించి మోసం చేశాడన్నారు. కొండపోచమ్మ నుండి చెరువులు నింపాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామము కొండారెడ్డిపల్లి రుణమాఫీ కాలేదని రైతుల చెప్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే గదారి కిషోర్ పై కోడిగుడ్ల



ఆలేరు టౌన్..

దాడిని ఖండించారు. ఇందిరమ్మ రాజ్య ముసుగులో అక్రమాలు అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలపై గ్రామాలలో చాటింపు చేయాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముటాగోపాల్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, క్యామ మల్లేశం, కల్లూరి రామచంద్రారెడ్డి, సభను ఉద్దేశించి మాట్లాడారు. దేశపతి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ గానం ఆలపించారు. ఈ నిరసన దీక్షలో బీఆర్ఎస్, మండల పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేశం, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ మురాహరి,మాజీ ఎంపీపీ కసాగళ్ళ



చౌటుప్పల్..

అనసూర్య,బోట్ల పరమేశ్వర్,పోరెడ్డి శ్రీనివాస్,ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, దేశాయ్ రెడ్డి,మావిడాల అంజయ్య,ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, కోరుకొప్పుల కిష్టయ్య,మొరిగాడి అశోక్, రచ్చ రామ్ నరసయ్య రచ్చ కావ్య శ్రీ, కంతి మహేందర్, జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, జూకంటి అనురాధ అనిల్, జల్లి నరసింహులు, బిసా కృష్ణంరాజు, ఆరే మల్లేశం,పత్తి వెంకటేష్ పాల్గొన్నారు.

మాజీమంత్రి హరీష్ రావుకు ఘనస్వాగతం

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం రైతులందరికీ రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్, బిఆర్ఎస్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో వేణు కాంప్లెక్స్, సన్నీ మొబైల్ షాప్ ముందు నిర్వహించిన రైతు నిరసన సభకు, మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు, తన్నీరు హరీష్ రావుకు ముఖ్యఅతిథిగా హాజరవగా, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో సభ అనంతరం, పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య , మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును సన్మానించారు.

చౌటుప్పల్: రైతులందరికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్‌చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి, రైతులందరికి రెండు లక్షల రూపాయలు మాఫీ చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలుచేయాలని డిమాండ్‌చేశారు. అనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సంస్థాన్‌నారాయణపురం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.నర్సింహా, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, తాడూరి పరమేశ్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, గడ్డం మురళీధర్‌రెడ్డి, సుర్వి యాదయ్యగౌడ్, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, వెల్వర్తి యాదగిరి, సుర్కంటి రాంరెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, దుబ్బాక ఆకాశ్‌రెడ్డి, సుర్కంటి శంఖురెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని రైతు బజార్ వద్ద పెద్ద ఎత్తున నిరసన



భువనగిరి కలెక్టరేట్..

కార్యక్రమం బీఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి, మాట్లాడారు. రైతులందరికీ ఎలాంటి నిబంధన లేకుండా 2 లక్షల రూపాయలను వెంటనే మాఫీ చేయాలని మాఫీ అయ్యేంతవరకు, ప్రజల పక్షాన ఎన్ని పోరాటాల కైనా వెనుకాడమని, రైతులందరికీ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ , మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి సూబ్బూరు బీరు మల్లయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మాజీ మండల కన్వీనర్ కంచి మల్లయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, మున్సిపల్ కౌన్సిలర్లు గోమారి సుధాకర్ రెడ్డి, అందె శంకర్, ఖాజా అజీముద్దీన్ , పంగరెక్క స్వామి, నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లమాసు రమేశ్ గౌడ్, సిల్వేరు మధు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ



భూదాన్‌పోచంపల్లి..

మాడుగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పిలుపుమేరకు గురువారం పోచంపల్లి నేతాజీ చౌరస్తాలో పెద్ద ఎత్తున కార్యకర్తలతో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని రైతులందరికీ ఎలాంటి షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. గతంలో 30 వేల కోట్ల రూపాయల అవసరమని రైతు రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు 17,000 కోట్ల రూపాయలు మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 49 లక్షల మంది రైతులు ఉంటే, అందులో 22 లక్షల మందికి రైతు రుణమాఫీ చేశారన్నారు. రేవంత్ రెడ్డి అబద్దాల వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేస్తున్నారని, రాష్ట్రంలో మంత్రులు ఒక మాట ముఖ్యమంత్రి ఒక మాట మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 2లక్షల రుణమాఫీని అమలు అయ్యే విధంగా బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చే విధంగా అనేక పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సుధాకర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి సామ రవీందర్ రెడ్డి వైస్ చైర్మన్ లింగస్వామి కౌన్సిలర్లు సర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



పవిత్ర పుణ్యక్షేత్రాన్ని అపవిత్రం చేస్తే ఊరుకోం

- హరీష్ రావు చిల్లర రాజకీయం చేయడం సిగ్గుచేటు

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పవిత్ర పుణ్యక్షేత్రాన్ని అపవిత్రం చేయాలని బీఆర్ఎస్ నాయకులు చూస్తే ఊరుకోమని వారికి తగిన బుద్ధి చెబుదామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు శుక్రవారం కొండపై బీఆర్ఎస్ నాయకులు రాజకీయాలు చేశారని ఆరోపిస్తూ వారు తిరిగిన చోటును నీళ్లతో శుద్ధి చేశారు. అనంతరం కొండ కింద ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవుని దగ్గర రాజకీయాలు చేయాలని చూడడం విడ్డూరంగా ఉందన్నారు. హరీష్‌రావు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఉద్యమకాలంలో విద్యార్థులతో పాటు అన్ని రంగాల వారిని రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చి వారందరినీ మోసం చేశారని విమర్శించారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వం లో ఉద్యమకారులకు కవులకు సముచిత గౌరవం ఇస్తున్నామన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయంలో పెడతామంటే తీసేస్తామని మాట్లాడుతున్నారని కేటీఆర్‌కు కనీస ఇంగిత జ్ఞానం ఉంటే ఇటువంటి మాటలు మాట్లాడరు అన్నారు .దేశం కోసం కుటుంబాన్ని మొత్తం పణంగా పెట్టిన గొప్ప వ్యక్తులు రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ అని కొనియాడారు రాజీవ్ గాంధీ కొడుకు రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రతో దేశం మొత్తం తిరిగి ప్రజలను చైతన్యవంతం చేశాడన్నారు ఆదాని అంబానీకి కుమ్ము కాస్తున్న మోడీకి వ్యతిరేకంగా ముందుకు సాగుతున్నాడని కొనియాడారు. సచివాలయంలో రాజీవ్ గాంధీ లాంటి మహానుభావులు విగ్రహాలు కాకుండా తాగుబోతు అయిన కెసిఆర్ వి పెట్టాల అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గుండు సున్న ఇచ్చిన రైతుల పేరు రాజకీయం చేయడం మానుకోవాలి అన్నారు .గతంలో టిఆర్ఎస్ చేయని రుణమాఫీని తాము చేసి చూపించామని ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుంటే జీర్ణించుకో లేకుండా హరీష్ రావు కేటీఆర్ లో విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు . ఈ సమావేశం లో కాంగ్రెసు నాయకులు మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ బాలరాజు బందారపు బిక్షపతి కాటబత్తిని ఆంజనేయులు వంగపల్లి అరుణ్ గుండు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు ఏడీఏగా పద్మావతి

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు ఏడీఏగా డి పద్మావతి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఏడిఏగా బాధ్యతలు నిర్వహించిన వెంకటేశ్వరరావు ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా భువనగిరికి బదిలీ కాగా, యాదగిరిగుట్టలో ఏడిఏగా బాధ్యతలు నిర్వహించిన పద్మావతి, ఆలేరుకు బదిలీ అయి వచ్చారు. వెంకటేశ్వరరావు నుండి పద్మావతి ఆలేరు ఏడిఏగా బాధ్యతలు స్వీకరించారు. ఆలేరు ఏడీఏగా బాధ్యతలు స్వీకరించిన పద్మావతికి భువనగిరి ఏడిఏగా బదిలీ అయిన వెంకటేశ్వరరావుకి ఏవోలు, ఏఈఓలు ఏడిఏ ఆఫీసు షాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నిరుపేద కుటుంబానికి సాయం

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు మున్సిపాలిటీలోని 7వ వార్డులో బుధవారం యువజన కాంగ్రెస్ నాయకులు కాసుల భాస్కర్ ఆధ్వర్యంలో నిరుపేద అయిన కంసాని మధు కుటుంబానికి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ టౌన్ అధ్యక్షులు బరిగే శ్రీనివాస్, రాజు, చింటూ, శంకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ ఎస్సీ మోర్చా కార్యవర్గ సమావేశానికి మొగులయ్య

నవతెలంగాణ-రామన్నపేట

నేడు ఢిల్లీలో నిర్వహించే బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సమావేశానికి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్యకు ఆహ్వానం రావడంతో గురువారం సమావేశానికి హాజరు కావడానికి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రామన్నపేట పట్టణానికి చెందిన బీజేపీ నాయకులకు జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొనడం ఇదే ప్రప్రదమం కావడంతో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా బిజెపి నాయకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలుగా తెలిపారు. మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో మదిరే కుమ్మరిగూడెం పీఏసీఎస్ చందుపట్ల బ్యాంకు పరిధిలో మహిళ రైతు సోలిపురం భారతమ్మ(50) అనారోగ్యంతో మృతిచెందగా.. ఆమె కుటుంబానికి బ్యాంకు తరపున బ్యాంకు చైర్మన్ మందడి లక్ష్మి నరసింహ రెడ్డి 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు బలుగూరి మధుసూదన్ రెడ్డి, సుబ్బురు మహేందర్, బ్యాంకు సీఈఓ దంతూరి నరసింహ, సిబ్బంది నల్లమస్ రాములు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

డీసీఓగా శ్రీధర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లా నూతన డిసిఓగా ఎన్ శ్రీధర్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. కాగా ఆయన గతంలో సంగారెడ్డిగా పనిచేశారు. ఇన్‌చార్జి తీసి ఒక పని చేసిన ప్రవీణ్ కుమార్ డిప్యూటీ రిజిస్టర్‌గా, ఆడిట్ ఆఫీసర్‌గా యాదాద్రి భువనగిరి జిల్లాలో సేవలు అందించనున్నారు. కాగా నూతన డిసిఓ శ్రీధర్‌కు సిబ్బంది స్వాగతం పలికారు. శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు.

వయ్యారిభామపై అవగాహనా కార్యక్రమం

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



వయ్యారిభామ మొక్కలపై అవగాహనా వారోత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని వీరవెల్లి, నాగిరెడ్డిపల్లి, తాజ్పూర్ చందుపట్ల గ్రామాలలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమ విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. పార్థినియం అని పిలిచే ఈ మొక్కలు 1956లో గోధుమలు దిగుమతి చేస్తున్నప్పుడు అమెరికా నుండి మన దేశంలోకి వచ్చింది. 1970 లో మహారాష్ట్రలో, పుణెలో మొదటగా భారత శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఇప్పుడు దేశమంతా విస్తరించిందని తెలిపారు. ఈ కలుపు ప్రభావం పంట పొలాలపైన 40శాతం వరకు దిగుబడి నష్టాన్ని కలుగచేస్తుందని, పార్థినియంను వయ్యారి భామ అని, కారెట్ గడ్డి అని, నక్షత్ర గడ్డి అని కూడా అంటారు. వయ్యారిభామ యొక్క పుప్పొడి రేణువులు, గాలిలోని ఎండిపోయిన మొక్క భాగాలు , మూలాలు వల్ల డెర్మటైటిస్, ఆస్తమా వంటి ఏలర్జీలు కలుగుతాయనారు. వయ్యారిభామ కలుపు నియంత్రణ పై రైతుల పుస్తక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు కంచి మల్లయ్య తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థినిలు, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్ యాత్ర



- జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు పిలుపు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై సంక్షేమ హాస్టల్ల సంరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నేటి నుంచి నిర్వహించనున్న సమరభేరి సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సమరభేరి సైకిల్ యాత్ర కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈనెల 23 నుండి 28వరకు 17 మండలాలు 600 కిలోమీటర్లులతో ఆరు రోజుల పాటు యాత్ర భువనగిరిలో ప్రారంభించబడి చౌటుప్పల్‌లో ముగించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యల పైన సమరభేరి సైకిల్ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, గురుకులాలకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు. జిల్లాలో చౌటుప్పల్‌లో అనేక రోజుల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కావాలని పోరాటం చేస్తున్న, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం చాలా దారుణమని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈ సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, రాజు, రమణ, రాహుల్ ,వెంకటేష్ ,బాబు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఈనెల 23న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే సంఘర్షణ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ కోరారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం బాలుర గిరిజన హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో కలిసి సైకిల్ యాత్ర కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఈ యాత్రకు మేధావులు విద్యార్థులు, ప్రజాతంత్ర వాదులు, విద్యా శ్రేయోభిలాషులు, మద్దతిచ్చి సహకరించి జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కాముని ప్రణయ్,మండల సహాయ కార్యదర్శి కంతి విక్రమ్, సభ్యులు మల్లికార్జున్,సాయి హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిబుల్‌ఆర్ బాధితులను ఆదుకోవాలి

- ఎమ్మార్వో, ఆర్డీఓలకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో త్రిబుల్ ఆర్ రోడ్ కోసం భూములు, ప్లాట్లు కులిపోతున్న భూ నిర్వాసితులు గురువారం మండల తహసీల్దార్ శివకోటి హరికృష్ణ, రెవెన్యూ డివిజనల్ అధికారిలను ఆఫీసుల ముందు ఆందోళన నిర్వహించి రెవెన్యూ డివిజనల్ అధికారి మండల తహసిల్దార్‌కు వినతి అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మున్సిపల్ కార్యదర్శి బూరుగు కృష్ణారెడ్డి బండారు నరసింహ గార్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం త్రిబుల్ ఆర్ రోడ్డుకు సంబంధించి రైతుల దగ్గర అదేవిధంగా ప్లాట్లు కలిగినటువంటి వ్యక్తుల దగ్గర జబర్దస్తిగా పోలీస్ అధికారులను పెట్టి నిర్బంధంతో భూములు లాగేసుకోవాలని చూస్తున్నారని తక్షణమే ప్రభుత్వం భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు ప్రత్యామ్నాయంగా భూమికి భూమిని చూయించాలన్నారు. అదేవిధంగా నష్టపరిహారం అందించాలని ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు మరో ప్లాటును కేటాయించి బాధితులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు తక్షణం ఎంపీ గారు ప్రత్యేక చొరవ తీసుకొని భూనిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులు ఉప్పావుల రమేష్ జాల వెంకటేష్ చంద గళ్ళ మల్లేశం నాయకులుసుర్కంటి మల్లారెడ్డి జాల యాదయ్య, మైసయ్య,నరసింహ రాములు, గుండెబోయిన సత్యనారాయణ, జాల జంగయ్య అంజయ్య శ్రీశైలం,గుండెబోయిన రంగయ్య వేణు, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

దవాఖానాను పరిశీలించిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని అనంతారం పల్లె దవాఖానను వైద్య ఆరోగ్యశాఖ ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు అపర్ణ సోమనాథన్, అజయ్ టాండన్, అమిత్ నాగరాజ్, లక్ష్మీ శ్రీపాదతో పాటుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రతినిధులు డాక్టర్ మంజు నాయక్, డాక్టర్ నందిత డాక్టర్ ప్రసాద్‌లు సందర్శించి, పల్లె దవాఖానాను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలో ప్రజలకు అందుతున్న వైద్య ఆరోగ్య సేవలు, సంబంధిత మందులు, రోగులకు ఇస్తున్నటువంటి చికిత్స సదుపాయాలు మొదలైన అంశాలపై ఆరా తీశారు. ముఖ్యంగా గర్భిణీ బాలింతలకు పిల్లలకు అందుతున్న వైద్య సేవలు, నాన్ కమ్యూనికబుల్ , టి సి ఎస్ మధుమేహం, రక్తపోటు రోగులకు అందుతున్న చికిత్స లపై స్థానిక పల్లె దవఖాన సురేష్ కుమార్ ,వసుధ హెల్త్ అసిస్టెంట్లలను, ఆశ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు . రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యశోద , జిల్లా అడిషనల్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మనోహర్ , వసంత , శ్రీనివాస్ డేటాబేస్ మేనేజర్ లు పాల్గొన్నారు.

కేంద్ర జలశక్తి అభియాన్ బృందం పర్యటన

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండలంలోని వాయిల్లపల్లి,పుట్టపాక గ్రామాలను గురువారం కేంద్ర జల శక్తి విభాగం నోడల్ అధికారి సౌరబ్ సింగ్ , డిప్యూటీ సెక్రటరీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా , ఉపేంద్ర దొండే, కేంద్ర భూగర్భ వనరులు శాస్త్రవేత్త సాంకేతికత కు చెందిన అధికారులు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి నాగి రెడ్డితో కలిసి ఆ గ్రామాల్లో నిర్మించిన చిన్న నీటి కుంటలు, చెక్ డ్యాములు, ఇంకుడు గుంతలు పరిశీలించారు.స్థానిక రైతులు, ప్రజలతో కలిసి మాట్లాడారు.అనంతరం రామస్వామి గుట్ట వద్ద కమ్యూనిటీ ప్లాంటేషన్ లో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం అయినా మేరా మాకే నామ్ సే ఏక్ పెడ్ (అమ్మ పేరు పైన ఒక మొక్క) అనే కార్యక్రమంలో స్థానిక అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జి సురేష్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే ప్రమోద్ కుమార్, ఏపీవో ప్రశాంతి, ఏటీఎం జి యాదయ్య,పిఓ ఇనాయతుల్లా ఖాన్, పంచాయతీ కార్యదర్శులు బోయిన వెంకటేశం, సత్యం, టి ఏ సైదులు, నరసింహ, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రంలో గురువారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా స్థానిక మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ కచ్చితంగా అలంకరించిన కొండలో నైవేద్యం పెట్టుకొని బోనం ఎత్తుకొని డప్పులతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మ తల్లికి సమర్పించారు. గురువారం ప్రారంభమైన బోనాల ఉత్సవాలు ఆదివారం వరకు కొనసాధనన్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామన్నపేట పట్టణ ప్రజలను ఆర్థికంగా, సుఖ, సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో ఉంచాలని ముత్యాలమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధు బాబు, మాజీ ఎంపీటీసీ సాల్వర్ అశోక్, మాజీ ఎంపీటీసీ ఉట్కూరి శోభ నర్సింహ, పంచాయతీ కార్యదర్శి కధీర్, నాయకులు గోదాసు సుగ్రీవులు, జెల్ల వెంకటేశ్, బందెల రాములు, రామిణి రమేష్, గర్క సత్యనారాయణ, భైరబోయిన రమేష్, కోట సుధాకర్, వీరమల్ల వెంకటయ్య వనం బిక్షపతి, లవణం ఉపేందర్, నిఖిల్ స్వామి, గంగపురం వెంకటయ్య, భూపతి నర్సింహ, కందుల హనుమంత్, మోటే లక్ష్మణ్, ఇతపుల రాజు, మోతే రమేష్, సింధం లింగం, మోటే అంజయ్య, గోదాసు భాస్కర్, బాలాగోని మల్లయ్య మెడీ శంకర్, నాసర్, మిర్యాల మల్లేష్, లెంకలా ప్రవీణ్, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, గోపాల్, గురకు శివ, బట్టే సంతోష్, పల్లపు రవి, జవ్వాజి శ్రీకాంత్, గోదాస్ శ్రీనివాస్, గట్కా నర్సింహ, చోళ్ళేటి పాండురంగాచారీ, సైదులు, ధ్రువ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఆగస్టు 23, 2024 | www.navatelangana.com

విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి: డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-మిర్యాలగూడ

విష జ్వరాలు అరికట్టడంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్వో పొట్ల శ్రీనివాస్ సూచించారు. గురువారం దామరచర్ల మండల కేంద్రంలోని పీహెచ్‌సీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు .అనంతరం వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి జ్వర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. ప్రతి ఇంటిని సందర్శించి ఇంట్లో ఉన్న వారి వివరాలను తీసుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవాలన్నారు .వారం రోజులు కంటే ఎక్కువగా జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలను గుర్తించి ఉన్నత వైద్యాధికారులకు నివేదిక అందించాలన్నారు. ప్రధానంగా డెంగ్యూ కేసులను గుర్తించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు . ఆయన వెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ కేసా గీత వాణి, వైద్యాధికారి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

యాదయ్య మృతి చాలా బాధాకరం



నవతెలంగాణ-చింతపల్లి

మునుకుంట్ల యాదయ్య మృతి చాలా బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మునుకుంట్ల శేఖర్ గౌడ్ గారి తండ్రి మునుకుంట్ల యాదయ్య గౌడ్ గ అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకొని బుధవారం పోలేపల్లి గ్రామానికి చేరుకొని మునుకుంట్ల యాదయ్య గౌడ్ గారి భౌతిక కాయానికి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగభూషణం, మాజీ ఎంపిపి భవాని పవన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగిరేకుల గోవర్ధన్,మాస భాస్కర్,యూత్ కాంగ్రెస్ నాయకులు కిన్నెర హరికృష్ణ, కొర్ర రాంసింగ్ నాయక్, మూనుకుంట్ల శేఖర్, శ్రీశైలం గౌడ్,కొండల్ యాదవ్, కృష్ణ గౌడ్, రహీం, పడకంటి మదర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెలను వేధిస్తున్న పాల కొరత

- భారీగా తగ్గిన పాడి గేదెల పెంపకం
- పెరిగిన ఖర్చులు.. గిట్టుబాటు లేని ధరలు
- కరువైన ప్రభుత్వ ప్రోత్సాహం

నవతెలంగాణ-మునగాల

ఇటీవలి కాలంలో పాలకొరత పల్లె పల్లెను వేధిస్తోంది. గతంలో పట్టణ ప్రాంతాలకే పరిమితమైన పాల ఇక్కట్లు ప్రస్తుతం పల్లెల వరకు పాకింది. పొద్దు పొడిస్తే చాలు పాల కోసం ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. పెరుగు మజ్జిగ అటుంచితే కప్పు ఛాయ్ తాగుదామన్నా చెంచాడు పాలు లభించటం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతులు సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఫలితం గానే ఈ పరిస్థితి దాపురించిందని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గేదెల పెంపకంపై తగ్గుతున్న ఆసక్తి..

గతంలో ప్రతిరైతు ఇంటి ముందు ఒకటి నుంచి నాలుగైదు పాడి గేదెలు ఉండేవి. తన ఇంటి అవసరాలకు వినియోగించుకొని మిగిలిన పాలను పది మందికి అమ్ముకుని బ్రతికే వారు. అయితే రానురాను రైతులకు గేదెల పెంపకంపై ఆశక్తి తగ్గుతూ వస్తుంది. ప్రధానంగా గత పది సంవత్సరాలుగా పాలకు ధరలు పెరగక పోవడం, దీంతో రైతులు గేదెల పెంపకాన్ని విస్మరిస్తున్నారనే చర్చ జరుగుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా రైతులకు గేదెల పోషణ భారంగా మారింది. పెట్టుబడులు అధికమై రాబడి బాగా తగ్గిపోయిందని రైతులు తెలుపుతున్నారు. గడ్డిమోపు ధర గతంలో 20 రూపాయలుంటే అది ప్రస్తుతం 60కి పైగానే పెరిగింది. క్వింటాల్ తౌడు 3వేల రేటుంది. గతంలో కిలో దాణా15కు దొరికేది. ప్రస్తుతం 60 రూపాయలయింది. మరీ ముఖ్యంగా ఒక గెదెను కొనాలంటే 80వేల నుంచి లక్షా 30 వేల వరకు ధరలు పలుకుతున్నాయి. ఇవి నాటు గేదెలు కావు, ముర్రా జాతికి చెందినవి వీటి ఆలనా పాలనా పట్ల జాగ్రత్తలు పాటించకపోతే గిద్దెడు పాలు కూడా ఇవ్వవు. వీటిని సుకుమారంగా చిన్న పిల్లవాడిలా చూసుకుంటేనే పాల దిగుబడులు పెరిగే అవకాశం ఉంది. రోజుకు రెండు



లేక మూడు థ ఫాలు గేదెను శుభ్రంగా కడగాలి. దొడ్లలో దోమలు కుట్టకుండా రాత్రి వేళల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయ చే యాలి.ప్రతి రోజు మేతకు తోలు కు పోవాలి.నిత్యం గేదెల వద్ద పెం ట తీయాలి.ఇంత చేసినా లీటరు పాల ధర 60మాత్రమే వుంది.రో జుకు పది లీటర్ల పాలమ్మితే వచ్చే ది 6వందలే.ఇందు కోసం ఇంట్లో వున్న ఇద్దరు పొద్దస్తమానం శ్ర మించాలి.ఈ కష్టాలేందుకని భా ర్యా భర్తలు ఇద్దరూ వ్యవసాయ కూలీ పనులకు పోతున్నారు.మగ కూలీ కి వెయ్యి ఆడ కూలీ ఆరు వందల వరకు వస్తున్నాయి. రోజు కు రు.1600ఈ లెక్కలు వేసుకుని మొత్తం బర్రెలు సాదటాన్నే బంద్ పెడుతున్నారు. అయితే గత 10 సంవత్సరాలుగా పాడి పరిశ్రమ ను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని బాధిత రైతులు తెలుపుతున్నా రు.గతంలో గేదెల కోనుగోలుకు రుణ సదుపాయం. సబ్సిడిపై మేత, దాణా, ఉచితంగా గడ్డి పెంపకం విత్తనాలను అందించి పాడి రైతు లను ప్రోత్సహించేది. ప్రభుత్వ సహాయ సహకారాలు అందక పోవటంతో రైతులు గేదెల పెంపకాన్ని బాగా తగ్గించారు. ఫలితంగా పాల కొరత రోజు రోజు మరింత తీవ్రమై మిల్క్ సెంటర్లు మూతపడుతున్నాయి. సెంటర్ల వద్ద పాలు లభించకపోవటంతో ఉసూరుమంటూ వెళ్ళిపోతున్నారు. ఇప్పటికైనా పాల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించి ప్రభుత్వం పాడి రైతుల ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

పోషణ ఖర్చులు కూడా రావడం లేదు: మచ్చ జానయ్య (పాడిరైతు)



నాకు కావలసినంత భూమి ఉంది. దానికి తోడు మరో మూడు గేదెలు పెంచుతున్నాను. పాలకు నామ మాత్రపు ధరలతో గేదెల పోషణ ఖర్చులు కూడా రావటం లేదు. నేను నా భార్య కష్టపడ్డా కుటుంబ అవసరాలు తీరటం లేదు. ప్రభుత్వ ప్రోత్సాహం లేదు.

పొద్దస్తమానం చాకిరి చేసినా ఫలితం లేకుండా పోతుంది: కుందురు సునిత (రైతు)



మేత దాణా ఖర్చులు పెరిగిపోయాయి. సంవత్సరాల తరబడి పాలకు ధరలు లేవు. పొద్దస్తమానం చాకిరి చేసినా ఫలితం లేకుండా పోతుంది. నాకున్న ఐదు గేదెలను ఇక అమ్ము కోవటమే మేలు అనుకుంటున్న. పాలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు ఇవ్వాలి.

మిల్క్ సెంటర్‌కు 10 లీటర్లు కూడా రావడం లేదు: నర్సింహారావు (మిల్క్ సెంటర్ నిర్వాహకులు)



నేను గత 20 సంవత్సరాలుగా మిల్క్ సెంటర్ నడుపుతున్నాను. గతంలో రోజుకు 600లీటర్ల వరకు పాలను సేకరించేవాడిని. ప్రస్తుతం పది లీటర్లు కూడా సెంటర్‌కు రావటం లేదు. పాలకు ధరలు లేని కారణంగానే రైతులు గేదెలను తీసివేశారు. ప్రభుత్వం పాల ధరలు పెంచి రైతులను ప్రోత్సహించాలి.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న డిమాండ్ చేశారు. ఈనెల 21న మధ్యాహ్న భోజన కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హరే కృష్ణ హరే రామ సంస్థకు ఏజెన్సీ బాధ్యతలు అప్పజెప్పడం విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి దూరం చేయడమేనని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ఏజెన్సీల ద్వారా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించే విధంగా వారి సమస్యలను పరిష్కరించి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చానా భోజనం కార్మికుల సంఘం అధ్యక్షురాలు చింత సంగీత బత్తిని సుజాత, కొప్పు అందాలు, కల్లూరి అండాలు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-నల్లగొండ క్లాక్‌టవర్

పవర్ లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్గొండ పట్టణంలోని పద్మనగర్ పద్మశాలి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ పవర్లు వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం పద్మ నగర్ ఏరియా అధ్యక్షులు గంజి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ జీవనోపాధి కోసం గత 30 సంవత్సరాల క్రితం నల్లగొండ పట్టణానికి వలస వచ్చి అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ పవర్ లూమ్ కార్మికులు గా జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పవర్ లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు, 50 సంవత్సరాలు నిండిన కార్మికుల కు నెలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెండెం రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం, పద్మనగర్ ఏరియా కార్యదర్శి సూరపల్లి భద్రయ్య, ఇండస్ట్రియల్ ఏరియా కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు ,కోశాధికారి నిమ్మనగోటి సైదులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టర్



అనధికారికంగా విధులకు గైర్హాజరు కావడమే కాకుండా, విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను పీఏ పల్లి మండలం మేడారం గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. అనూష పై అవసరమైన చర్యలను తీసుకోవాలని స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.ఈ మేరకు గురువారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు. తాను గురువారం పీఏ పల్లి మండలం, మేడారం గ్రామాన్ని సందర్శించి స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం నిర్వహణ తర్వాత క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని, అయితే ఆ సమయంలో పంచాయతీ కార్యదర్శి కే. అనూష గ్రామంలో అందుబాటులో లేదని, అంతేకాక ఎంపీడీవోకు గాని, ఇతర పై అధికారులకు గాని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గమనించడం జరిగిందని తెలిపారు. దీంతోపాటు గ్రామంలో పరిశీలన సందర్భంగా స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాలను సరిగా నిర్వహించలేదని గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించలేదని, అంతేకాక వనమహోత్సవం కింద 2370 మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా అందుకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని, దీంతోపాటు రహదారులకు ఇరువైపులా నాటిన 200 మొక్కలు ఎండిపోవడం జరిగిందని, రహదారులకు ఇరువైపులా పొడవాటి మొక్కలు నాటేందుకు ఎలాంటి గుంతలు తవ్వే కార్యక్రమాన్ని సైతం పంచాయతీ కార్యదర్శి చేపట్టలేదని వీటన్నిటి దృష్ట్యా తగు చర్య తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్.. ఏపీవో పై చర్యలు

పీఏ పల్లి మండలం, మేడారం గ్రామంలో వనమహోత్సవం కింద మొక్కలు నాటకపోవడం, అంతేకాక ఇచ్చిన మొక్కల నిర్దేశాన్ని పూర్తి చేయకపోవడమే కాక తాను క్షేత్రస్థాయి పర్యటనలో మొక్కల గురించి విచారించగా తనకు తప్పుడు సమాచారం ఇచ్చినందుకుగాను మేడారం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎం. శ్రీనివాస్ పై తగు చర్య తీసుకోవాలని ఆర్డీఓనును ఆదేశించినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం పీఏ పల్లి మండలం, మేడారం గ్రామంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాల పరిశీల నిమిత్తం వెళ్లారు. ఆ సమయంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్,ఎం శ్రీను,ఎంపిడిఓ, ఏపీవో లు హాజరయ్యారని, అయితే గ్రామపంచాయతీ చుట్టుపక్కల, పాఠశాలలో మొక్కలు నాటకపోవడం, అలాగే మొక్కలు నాటే కార్యక్రమ లక్ష్యాన్ని సైతం పూర్తి చేయకపోవడం పై ఫీల్డ్ అసిస్టెంట్ ను వివరాలు కోరగా,ఫీల్డ్ అసిస్టెంట్ పొంతనలేని సమాధానాలు ఇవ్వడం, అబద్దాలు చెప్పినట్లు నిర్ధారణ అయ్యిందని, విధుల పట్ల ఫీల్డ్ అసిస్టెంట్ తో పాటు, ఏపీఓ పూర్తి నిర్లక్ష్యం వహించిన కారణంగా వారిపై తక్షణ చర్యలు చేపట్టాలని డిఆర్డిఓ ను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

బ్రిడ్జిని సిమెంట్ ఫిల్లర్లతో నిర్మించాలి

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల లో జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించే బ్రిడ్జిని మట్టితో కాకుండా సిమెంట్ పిల్లర్ లతో నిర్మించాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం నాడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. చిట్యాల పోలీసు స్టేషన్ చౌరస్తాలో జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగి, రోడ్డు ప్రమాదాలకు గురై ఎంతో మంది ప్రాణాలు కోల్పోండగా, సిపిఎం తదితర రాజకీయ పార్టీల ఆందోళన, పోరాటాలు ఫలితంగా, బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు కేటాయించి, పనులు ప్రారంభించడం సంతోషకరమైన విషయం ఐనప్పటికీ ఫిల్లర్ లతో నిర్మించక పోవటం విచారకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు మాట్లాడుతూ ఈ విషయం గురించి రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,యం పి కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లను అఖిల పక్ష నాయకుల బృందం ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అరూరి శ్రీను, జిట్ట సరోజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఉమాశంకర్, బీఆర్‌యస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కోనేటి ఎల్లయ్య, బిజెపి జిల్లా నాయకులు మాస శ్రీను, కూరెళ్ళ శ్రీను, సిపిఐ మండల నాయకులు బొలుగూరి లింగయ్య,బీ ,యస్పీ, నాయకులు గ్యార మారయ్య,అవిరెండి ప్రశాంత్, వివిధ, వ్యాపార వాణిజ్య సంస్థల మరియు,ప్రజా సంఘాల నాయకులు మెట్టు నర్సింహా,బోడ శ్రీను, చంద్రగిరి రవి, దుర్గేష్, మహేష్, కిరణ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-హాలియా



ఇటీవల తిమ్మాపురం గ్రామంలో ప్రకృతి వైపరీత్యం వల్ల ఇండ్లకు నష్టం జరిగినా 34 మంది కుటుంబాలకు గురువారం ప్రభుత్వం నుండి వచ్చిన 5200 చొప్పున మొత్తం 1,76,800 లను శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి బాధితులకు పంపిణీచేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ జయశ్రీ, మున్సిపల్ చైర్మెన్, ఎడవల్లి నరేందర్ రెడ్డి, స్థానిక నాయకులు కుందూరు వెంకట్ రెడ్డి, సత్యనారాయణ చింతల చంద్రారెడ్డి ,అమరేందర్ రెడ్డి ,రాజా రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యవసాయ అధికారిగా పిఎస్.వెంకన్న

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల వ్యవసాయ అధికారిగా పిఎస్.వెంకన్న మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నార్కట్ పల్లి మండల వ్యవసాయ అధికారి నకిరే కల్ టెక్నికల్ వ్యవసాయ అధికారిగా బదిలీ కావడంతో. ఆయన స్థానాన్ని తాత్కాలికంగా డిండిలో టెక్నికల్ ఏవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న పిఎస్ వెంకన్నను అదనపు పూర్తిస్థాయి బాధ్యతలు ఇస్తూ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆరోగ్యశ్రీ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-మిర్యాలగూడ

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ,ప్రయివేటు హాస్పిటల్లో విధులు నిర్వర్తిస్తున్న ఆరోగ్యశ్రీ ఉద్యోగులు గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమ్మె నోటిస్ ఇచ్చి 17 రోజులు గడిచిపోయినప్పటికీ ప్రభుత్వం గానీ ఆరోగ్యశ్రీ అధికారుల నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతో నిరసనకు దిగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. చాలీచాలని వేతనాలతో 17 ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్న తమకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ హోదా కల్పించి వేతనాన్ని 22,750 కి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నబోయిన సుజాత, రామగిరి సుధాకర్, చందాల ఇందిరా రాణి, కందుల సాలయ్య, పేరెల్లి శేఖర్, కంపసాటి నాగరాజు, బసిరుద్దిన్, జుబేదా, సునీత ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ కేంద్రీయ విద్యాలయంలో వచ్చే ఏడాది నుండి పదకొండో తరగతి



- ఆర్డీఓ శ్రీనివాస్ రావు నామినీచైర్మెన్ గా పాలకవర్గం తీర్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామపంచాయతీ శివారులోని కేంద్రీయ విద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి 11వ తరగతి ప్రారంభించాలని పాలకవర్గం నామినీ చైర్మన్ అయిన మిర్యాలగూడ ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు అధ్యక్షతన విద్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో తీర్మానించారు. ఈ ఏడాది పదో తరగతి చదువుతున్న విద్యార్థులు సిబిఎస్ఇ బోర్డు పరీక్ష రాస్తారని 11వ చేరాల్సి ఉంటుందని అందుకు పదకొండో తరగతి ప్రారంభించాలని నిర్ణయించారు. దీనికి తగ్గట్టు మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు కేటాయించాలని విద్యాలయ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ కు? కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయించారు. అదేవిధంగా విద్యాలయంలో ల్యాబ్ రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వృద్ధి కోసం పాఠ్యాంశాలు బోధనకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం విద్యాలయంలో వంద శాతం ఫలితాలు సాధిస్తునారని, విద్యార్థులు 5,000 రూపాయలు నగదు బహుమతి సాధించారని ఆయన తెలిపారు. మరింత నాణ్యతతో కూడిన విద్యానందించేందుకు సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో కె.నానిప్రసాద్, సభ్యులైన టీఎస్టీటీడబ్ల్యుఆర్ఎస్ ప్రిన్సిపాల్ కె. అజయ్ కుమార్, బిసిఆర్డబ్ల్యుఎస్ ప్రిన్సిపాల్ ఉమాదేవి, పేరెంట్స్ నుండి హింది పండిట్ సత్యనారాయణ, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్, సాంస్కృతిక కళా కేంద్రం గౌరవ అధ్యక్షులు తడకమల్ల రామచంద్రరావు, జి. మహిత ఎస్టిటీ, డాక్టర్ బి. నాగేందర్, ఇడి ఎస్సి కార్పొరేషన్, రంగస్థల నటుడు పి.లక్ష్మీనారాయణ, జనరల్ మేనేజర్ బిఎస్ఎన్ఎల్ నల్లగొండ, ఆర్ అండ్ బి డిఇఇ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పీహెచ్‌సి డాక్టర్ స్వప్న రాథోడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆలేరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు డాక్టర్ స్వప్న రాథోడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆస్పత్రి ప్రాంగణంలో నవ తెలంగాణతో ఆమె మాట్లాడారు. గత నెల రోజుల నుండి సీజనల్ వ్యాధుల సంఖ్య గ్రామీణ పెరుగుతుందన్నారు. ఇంటి పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి అని చెప్పారు. ముఖ్యంగా టైఫాయిడ్, మలేరియా విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. మూడు రోజుల జ్వరం ఉన్నట్లయితే తప్పనిసరిగా రక్త పరీక్షలు చేసుకొని,తగిన వైద్యం తీసుకోవాలన్నారు. విష జ్వరాలకు రక్త పరీక్ష ఆధారంగా వైద్యం అందించబడుతుందన్నారు.పి హెచ్సి స్థాయిలో గ్రామాలలో, మున్సిపల్ కేంద్రంలో, ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించబడుతుందన్నారు. ముఖ్యంగా దోమల నివారణకు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చూడాలన్నారు. నిలువల ద్వారా లావా ఏర్పాటు దోమల సంతతి పెరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించ బడుతున్నాయన్నారు. గత రెండు నెలల కాలం నుండి జ్వరం పీడితుల సంఖ్య పెరిగింది అని చెప్పారు. జ్వర పీడితుల సంఖ్య రోజుకు 50 మంది వరకు ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు 300 మంది వరకు రోజు వైద్య సేవలు పొందుతున్నారని చెప్పారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీపీఐ(ఎం) నాయకులు మహమూద్ అలీకి పరామర్శ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గుండె నొప్పితో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మహమూద్ అలీ ని ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దు లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ కుమార్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు ఎండి సాదత్ అలి గురువారం మహమూద్ అలీ ఇంటి వద్దపరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

రూ.61 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని నెమ్మని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తోటి స్నేహితుడు పబ్బు లింగుస్వామికుటుంబాన్ని పరామర్శించి 6,1000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమాల్లో చింత సుధాకర్, పి రామచంద్రం, చెన్నబోయిన నగేష్ యాదవ్, యం లింగాచారి, జాల ప్రవీణ్,కె. రవిశంకర్ ఏ రవి, బెజ్జంకి మధనాచారి కోట పురుషోత్తం , యం పద్మ , గోగు సోని, పి కవిత తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల లిస్ట్ వెరిఫికేషన్ పక్కాగా నిర్వహించాలి

- తహసీల్దార్ సరోజ పావని

నవతెలంగాణ-పెద్దవూర



ఓటర్ లిస్టు వెరిఫికేషన్ పక్కాగా నిర్వహించాలని తహసీల్దార్ సరోజ పావని తెలిపారు గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో బీఎల్ఓ లకు సూపర్ వైజర్లకు ఓటర్ లిస్టు వెరిఫికేషన్ పైశిక్షణకార్యక్రమం నిర్వహించారు. బిఎల్వోలు, సూపర్వైజర్లు, గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ చేసి, అందులో ఓటర్ లిస్టులో పేరు డిలీట్ అయినవారిని గుర్తించి వారికి ఓటు హక్కు కలిగే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.2024 కు సంబంధించి ఓటర్ లిస్టులో మార్పులు చేర్పులు అలాగే తొలగింపులు, ఒక పోలీస్ స్టేషన్ నుండి మరొక పోలీస్ స్టేషన్ కు ఓటు బదిలీ వంటి వాటిని పక్కాగా నిర్వహించాలన్నారు. బిఎల్ వో లు, సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది, జాగ్రత్తగా ఎలాంటి అవకతవకలకు, ఒడిదుడుకులకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలనిన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ తరి రాము, జిల్లా శిక్షణాదికారి బాలు,నియోజకవర్గం శిక్షణాధి కారులు ఇరుమాది పాపిరెడ్డి, మేదరి దేవేందర్, కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

త్రిపురారం : ఓటర్ లిస్టు వెరిఫికేషన్ పక్కాగా నిర్వహించాలని మండల తహసీల్దార్ ప్రమీల తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో బీఎల్ఓ లకు సూపర్ వైజర్ల,కు ఓటర్ లిస్టు వెరిప్ కేషన్ పైశిక్షణకార్యక్రమం నిర్వహించారు.బిఎల్వోలు, సూపర్వైజర్లు, గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ చేసి, అందులో ఓటర్ లిస్టులో పేరు డిలీట్ అయినవారిని గుర్తించి వారికి ఓటు హక్కు కలిగే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు, ఒడిదుడుకులకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు, అంతేకాకుండా ఓటర్లకు సంబంధించిన దరఖాస్తులు ఏరోజుకారోజు పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ ఐ లు సైదులు, సంతోషి, జూనియర్ అసిస్టెంట్ నరసింహ, ఆయా గ్రామాల బీ ఎల్ వో లు సైదులు, మంగా తదితరులు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించాలి



నవతెలంగాణ-నాంపల్లి

నల్లగొండ జిల్లాలో నిత్యం కరువు కాటకాలకు గురవుతూ ఫ్లోరైడ్ ప్రాంతాలైన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు పోరాటం కొనసాగుతుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి, గొట్టిముక్కుల, చింతపల్లి లక్ష్మణాపురం, శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించాలని నిర్ణయించి పనులు చేపట్టింది. కీలకమైన డీపీఆర్ ను ఆమోదించకపోవడం, సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే డీపీఆర్‌ను ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు పల్లేటీ వెంకటయ్య గడ్డం గురుమూర్తి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఆగస్టు23, 2024 | www.navatelangana.com

అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



రుణమాఫీ రాని రైతులు ఆందోళన చెందవద్దని,అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల వరకు త్వరలోనే రుణమాఫీ వస్తుందని దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి అన్నారు.గురువారం అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద గల రైతు వేదికలో రుణమాఫీ రాని ఉమ్మడి మండల రైతులతో మాట్లాడుతూ రుణమాఫీపై వారికున్న అనుమానాలను నివృత్తి చేస్తూ రెండు లక్షలు దాటిన రైతులందరికీ కూడా రెండు లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందని,దానికి సంబంధించి నియమ నిబంధనలు 2-3 రోజులలో రానున్నాయని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంతో పాటు,మండలంలోని ఇతర ప్రైవేట్ ఎరువుల దుకాణాలలో రికార్డులను,ఎరువులను తనిఖీ చేశారు. రైతులకు అధిక ధరలకు మందులను విక్రయిస్తే చట్టరీత్య కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన ఎగిడి సంపత్‌కు చెందిన 30 గొర్రెలు పాకలో ఉండగా, రాత్రి వేళలో గొర్రెలు మందపై, 10 కుక్కల మందగా వచ్చి పడ్డాయి. 30 గొర్రెలను కండ ఖండాలుగా పీకాయి. దీంతో గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్ల కాపర్ గిడి సంపాదన ప్రభుత్వ పరంగా ఆర్థికంగా ఆదుకోవాలని ఆలేరు మండల రైతు అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య అధికారులకి విజ్ఞప్తి చేశారు.



రసాయన పరిశ్రమలపై కఠిన చర్యలు

- కాలుష్య నియంత్రణకు ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలి
- ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



రసాయన పరిశ్రమల యజమానులు ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసి గాలి నీరు కాలుష్యం కాకుండా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో కంపెనీలపై చర్యలు తీసుకుంటామని భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దోతి గూడెం అంతమ్మగూడెం గ్రామాలలో ఉన్న రసాయన పరిశ్రమల నుంచి వదులుతున్న రసాయన పరిశ్రమల పరిశీలించి కంపెనీలలో తిరిగి ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేశారా చేయలేదా కంపెనీ వారితో మాట్లాడి కంపెనీలో నీరు రంగు మారి ఉండడంతో ఆగ్రహానికి గురయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ఉన్న పరిశ్రమలలో ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేయకపోవడం వల్ల రసాయన పదార్థాలను మూసిలో భూగర్భ జలాల్లోకి వదలడం వల్ల ఈ ప్రాంతం భూగర్భ జలాలు రంగు మారి నీరు బోర్ల నుండి పచ్చని రంగు నీరు రావడం వల్ల.నీరు రంగు మారి నీరు కాలుష్యం గాలి కాలుష్యం కావడం వల్ల ఈ ప్రాంత ప్రజలు అనారోగ్యాల పాలై సంపద కంటే ఆరోగ్యం ముఖ్యమన్నారు. గతంలో కుంభంఅనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో .ఏజ్ లో ఆప్టమస్ కంపెనీ పబ్లిక్ కేరు అడ్డుకొని పర్మిషన్ రాకుండా అడ్డుకున్నామన్నారు. చౌటుప్పల్ బోనగిరి పోచంపల్లి దోతి గూడెం రసాయన కంపెనీల ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన కంపెనీ యజమాన్యులలో మార్పు రాకపోవడంతో కంపెనీల నుంచి విడుదలవుతున్న నీరు కాలుష్యం శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించి వాటి రిపోర్టులతో సహా రసాయన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేశారు. 20 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతము పచ్చదనముతో సిరిసంపదలతోకలకలలాడుతూ పాడి పంటలకు నిలయంగా ఉన్న ఈ ప్రాంతం ఒక్కొక్కటి చొప్పున 12 పరిశ్రమలు నెలకొల్పడం వల్ల ఈ ప్రాంతం పూర్తిగా కాలుష్యం కొరలో చిక్కుకుంది ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు.డబ్బు ముఖ్యం కాదు ఆరోగ్యమే ముఖ్యమని అన్నారు మండల వ్యాప్తంగా 50 వేల మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వెంటనే అధికారులు కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులకు ప్రజల గోడు..ఆయా గ్రామాల ప్రజలు రోజుల తరబడి కంపెనీల ముందు ఎండనక వాననక ధర్నాలు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది రెండు సంవత్సరాల్లో కంపెనీల నుండి గాలి నీరు కాలుష్యం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చినప్పటికీ హామీలు అమలు కాలేదన్నారుగతంలో కూడా ధర్నాలు నిర్వహించినప్పటికీ అధికారులు అధికార పార్టీ నాయకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే, పొల్యూషన్. కంట్రోల్ బోర్డ్ అధికారులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.పాక మల్లేశం పీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ సామ మోహన్ రెడ్డి బాల మల్లేశం మాజీ సర్పంచ్, నాయకులు పాల్గొన్నారు

ఆలయ వీధుల్లో అపచారం

- తూర్పు రాజగోపురం ముందే బహిరంగ రాజకీయపరమైన పూజలు
- చోద్యం చూసిన దేవస్థానం అధికారులు
- కొండపైన ప్రత్యేక రక్షణ వేస్తున్న పట్టించుకోని వైనం
- అధికారుల తీరుపై భక్తుల అసహనం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



పరమ పవిత్రమైన యాదగిరిగుట్ట మాడవీధుల్లోనే అపచారం చోటుచేసుకుంది. కేవలం భక్తిభావం ఉండాల్సిన చోట రాజకీయ పూజలు జరుగుతున్న దేవస్థానం అదికారులు చోద్యం చూశారు. దర్శనంకు వచ్చిన ఎమ్మెల్యేలను కూడా నిలబెట్టి ఇతరులను కూర్చోబెట్టి ఆశీర్వచనం చేసి వారిని అవమానించారు. అంతా అయిపోయాక అనుమతి లేని ప్రదేశంలో పూజలు చేశారంటూ పోలీస్ కేసుపెట్టి చేతులు దులుపుతున్నారు. ఈ ఘటనపై భక్తులు దేవస్థానం అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కోండపై జరిగిన సంఘటనలు రాజకీయ రంగు పులుముకున్నాయి. రైతు రుణమాఫీ అందరికి కాలేదని మాజీ మంత్రి హరీష్ రావు దేవస్థానంకు సంబంధంలేని అర్చకులతో తూర్పు రాజగోపురం ముందు ప్రైవేట్ పూజారితో రాష్ట్ర ముఖ్యమంత్రిపైనే పాప ప్రాయశ్చిత్త పూజలు చేపట్టారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్థానిక శాసనసభ్యుడు బీర్ల ఐలయ్య పూజలు చేసిన ప్రాంతంలో శుద్ధిచేసి కొండపైన రాజకీయాలు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. కానీ ఇంత జరుగుతున్న కొండపై భారీ బందోబస్తు తో ఉన్న రక్షణ వ్యవస్థ కూడా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఒక ప్రైవేట్ అర్చకుడు పాప ప్రాయశ్చిత పూజలు చేస్తున్న పట్టించుకున్న పాపాన పోలేదు చివరికి భక్తులతో అందరి నుండి వ్యతిరేకత వ్యక్తం కావడంతో దేవస్థానం ఈఓ బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశాడు. అయినా ఒకరోజు ముందే ప్రతిపక్షం చెందిన ప్రజాప్రతినిదులు గుట్ట కు వస్తున్నామని ప్రకటించిన వారు ఎటువంటి కార్యకలాపాలు నిర్వహిస్తారోనని పరిశీలించకుండా నిఘా వ్యవస్థలు ఏం చేస్తున్నాయని ప్రజలు భక్తులు ప్రశ్నిస్తున్నారు కళ్ళ ఎదుట అపచారంరం జరుగుతున్న దేవస్థానం ఎందుకు ఆపేందుకు ప్రయత్నించలేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది.

కాంగ్రెస్ కార్యకర్త మృతి



- పార్టీలో గుర్తింపు లేదంటూ ఆత్మహత్యాయత్నం
- వైరలైన వీడియో ఆధారంగా కేసు నమోదు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లేదంటూ గత శనివారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన తేజావత్ భగవాన్(45) హైదరాబాదులో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఆ కాలనీలో ఆదివారం ముత్యాలమ్మ పండుగ జరుగుతున్న సందర్భంగా శనివారం రాత్రి ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా అందులో తన ఫొటో లేదని కాంగ్రెస్ కార్యకర్తలు వాగ్వివాదానికి దిగారు. మనస్థాపానికి గురైన భగవాన్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో భగవన్ ఒక సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. తీవ్ర గాయాలైన భగవాన్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. సోషల్ మీడియా ఆధారంగా వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



గ్రామంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వం కల్పించే 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రామచందర్ రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో పథకం అమలు తీరుపై ఏర్పాటు చేసిన గ్రామ సభ సమావేశంలో వారు మాట్లాడారు. పని కావాల్సిన ప్రతి ఒక్కరు ఫీల్డ్ అసిస్టెంట్ దగ్గర తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం పలు సమస్యలను ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కూలీలకు కనీస కూలి 300 రూపాయలుగా నిర్ణయించిందని కొలతల ప్రకారం రోజు ఎనిమిది గంటలు పనిచేసి పెంచిన కూలి ధరలను పొందాలన్నారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి పాండు రంగన్న, సెక్రటరీ అమెదా, డిఆర్పీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల బాల నర్సయ్య చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ ఉప్పల వెంకటరమణ తండ్రి ఉప్పల బాల నర్సయ్య దశదిన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

మాదాసు సత్తయ్యకు నివాళులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని అక్కనపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాదాసు చంద్రశేఖర్ తండ్రి మాదాస్ స త్తయ్య గురువారం మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సత్తయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client Smt Asiya Begum W/o Mohammad Siraj & Smt Farha Sameen D/o Mohammad John R/o, Bhongir & Hyderabad intends to purchase the following property from its owner, Legal Heirs of late Mohammad Abdul Raheem and others, R/o H.No. 2-9-105, Qazimohalla, Bhongir, Telangana, PIN: 508116.

If any person has objections, claims, or disputes regarding this intended sale, they must submit documentary proof to the undersigned within seven (7) days from the date of this notice. Failing which, it will be assumed that no third-party claims or disputes exist, and the transaction will proceed without further consideration of any objections.

SCHEDULE OF PROPERTY

Agricultural dry land in Sy.No. 722 & 723, admeasuring 0-20 Guntas (equivalent to 2,420 square yards), situated at Magdoompally road Bhongir.

Boundaries:
West: T Homes, HMDA Layout
East: 40ft Road to T - Homes, Star City Layout.Remaining Land of Vendors in Sy. No
South: Remaining land of Sy.No 722 & 723
North: Remaining land in Sy.No. 722 & 723.

Sd/-
Aamir Hussain & Mohammad Moin
Advocates,16-6-41,Opp Govt Model School,Chaderghat, Hyderabad-500024.
Cell:9885685313.

IN THE COURT OF THE 1st ADDL. JUNIOR CIVIL JUDGE AT MIRYALGUDA
I.A.NO.195 OF 2024
IN
O.S.NO. 285 OF 2024.

Between:
Thippana Karunakar Reddy ....Petitioner/Plaintiff.
And
Cheruvu Prabhakar and another ....Respondents/Defendants.

To,
1. Cheruvu Prabhakar S/o. Lachaiah, Aged 45 years, Occ: Business.
2. Cheruvu Saritha W/o.Prabhakar, Aged 40 years, Occ: House wife Both are R/o.H.No.3-108/2, Badalapuram village, Miryalguda Mandal Nalgonda District.

Whereas the plaintiff filed the above suit for recovery of money against you No.1 & 2 and the Petitioner/Plaintiff also filed the above I.A.No.195 of 2024 for attachment of the Immovable Property of th Respondent/Defendant No.2 and the same was posted to 18-09-2024 for your appearance, you are hereby summoned to appear either in person or through your pleader with your defence, if any at 10-30 A.M. on the above said date before the Honourable court, failing which the Case will be heard and determined exparte.

(By order of the Honorable court)
PAGIDI ANJANEYULU
ADVOCATE
H.NO.28-1061/A/2,SIRI NILAYAM, VIDYA NAGAR,MIRYALGUDA, NALGONDA DIST.
CELL NO.9985342200.
//COUNSEL FOR THE PLAINTIFF//

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT CHOUTUPPAL
O.S.No.112 OF 2024

Between:-
Arvapally Sunitha ...Plaintiff
A N D
1. The Tahasildar, Pochampally
2. All concerned ...Defendants.

To
D.No.2: All concerned

Take notice that the above named Plaintiff field the above said suit to declare her as legal heir and successors of deceased LateArvapally Ilaiah and the above said case is posted on 06-09-2024 at 10-30 A.M for appearance. As such any other person or persons are interested in the subject matter of the suit, shall appear before the above court on above said date through person or through their pleader, otherwise the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
JELLA RAMESH
ADVOCATE:CHOUTUPPAL
Cell: 9848668634
Counsel for the Plaintiff.

NOTICE

IN THE COURT OF 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KODAD
O.S.No.136/2023.

Between:
State Bank of India, Br: Kodad Town, Kodad Mandal, Suryapet District, Rep. by it's Manager. ....Plaintiff.
And
1. Thalluri Laxmi.
2. Thalluri Koteswara Rao. ....Defendants.

To,
1. Thalluri Laxmi, W/o. Rama Chandra Rao, Age: 58 years, Occ: House - wife, R/o. H.No. 2-213, near bus- stand, Gondriyala Village, Ananthagiri Mandal, Suryapet District.
2. Thalluri Koteswara Rao, S/o. Rama Chandra Rao, Age: 27 years, Occ: Business, R/o. H.No. 2-181, near bus- stand, main road, Gondriyala Village, Ananthagiri Mandal, Suryapet District.

Please take notice that the plaintiff filed the above suit against you for recovery of money before the above mentioned Hon'ble Court. The said suit was posted to 04-09-2024 for your appearance before the said court at 10.30 A.M. If you failed to attend before the Hon'ble Court on that day either in person or through Advocate, the matter will be heard in your absence and exparte orders will be passed against you.

(BY ORDER OF THE COURT)
Sd/-
D.Nagarjuna Rao Advocate, Bharath Reddy Complex, Main Road, Kodad -508206.
Cell No.9848420674.
Place: Kodad,
Date: 22-08-2024.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client Smt Nazia Begum W/o Mohammad Imthiyaz Pasha, R/o, Hyderabad intends to purchase the following property from its owner, Smt. Shahnaz Begum, W/o late Mohammad. Abdul Raheem, R/o H.No. 2-9-105, Qazimohalla, Bhongir, Telangana, PIN: 508116, Aadhar No: 2184 8028 9764.

If any person has objections, claims, or disputes regarding this intended sale, they must submit documentary proof to the under signed within seven (7) days from the date of this notice. Failing which, it will be assumed that no third-party claims or disputes exist, and the transaction will proceed without further consideration of any objections.

SCHEDULE OF PROPERTY

Agricultural dry land in Sy.No. 724, admeasuring 1 Acre (equivalent to 4,840 square yards), situated at Bhongir.

Boundaries:
West: Remaining land in Sy.No. 724
East: 60 ft Bhongir to Magdoompally Road
South: 40 ft Road, T Homes, HMDA Layout
North: Remaining land in Sy.No. 724.

Sd/-
Aamir Hussain & Mohammad Moin
Advocates,16-6-41,Opp Govt Model School,Chaderghat, Hyderabad-500024.
Cell:9885685313.

పాస్‌బుక్ పోయినది

నేను అనగా బాలగోని మారుతి తండ్రి: సత్తయ్య,గ్రా॥సర్వేలు, మం॥ నారాయణ పురం,జిల్లా :యాదాద్రి భువనగిరి.మా గ్రామం సర్వేలు నుండి ఆర్టీసీ బస్సులో నారాయణపురం వస్తుండగా పట్టా నెంబర్ **1163** గల నా యొక్క పాస్‌బుక్ నెంబరు: **210045** గల పట్టాదారు పాసు బుక్ పోయినది. ఎవరికైనా కనబడిన, దొరికినా ఈ క్రింది అడ్రస్ కు అందజేయ గలరు.బాలగోని మారుతి తండ్రి సత్తయ్య, ప్లాట్ నెం.**42/43**,రోడ్ నెం.**3** బాలాజీ నగర్,మన్సురాబాద్ **L.B.**నగర్,రంగా రెడ్డి జిల్లా-**500074**,సెల్ నెం.**98667 41044** కు సమాచారం ఇవ్వగలరు.

డాక్యుమెంట్ పోయినది

నేను అనగా ఓరుగంటి శ్రీనివాస్ తండ్రి (లేట్) సైదయ్య (గ్రామం,మండలం) నేరేడుచర్ల అను నేను నేరేడుచర్లలో నా స్వగృహం నుండి మిర్యాలగూడకు టూ వీలర్ వాహనంపై వెళ్తుండగా నా వద్ద గల కవర్ దారిలో పడిపోయినది. అందులోని నా యొక్క సిరాస్తి పత్రాలు దస్తావేజు నెంబర్:**19133/2006** అను నెంబర్ గల రిజిస్టర్ చేయబడి ఉన్న సిరాస్తి దస్తావేజు పత్రాలు కలవు. కావున దొరికినవారు ఈ క్రింది నెంబర్లు **99490 61199,9030990976** కు తెలపగలరు.

PUBLIC NOTICE

All the public in general are here by informed that one **Sri.Gugulothu Rahul S/o. Malsoor, R/o.Pillala jaggu Thanda Village, Chivemla Mandal** is Proposing to mortgage his / her owned sched ule property in favour of **Shriram Finance Ltd., Huzurnagar Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No.5-93 (Assessment No.717) to an extent of 277 Sq.Yards equivalent to 231.60 Sq.Meters having RCC Plinth area 100 sft situated at Pillalajaggu Thanda Grampanchayat of Chivemla Mandal, Suryapet District and bounded by:-
North: 12 Feet Road
South: Vacant Place of Gugulothu Champla
East: Vacant Place of Gugulothu Lachiram
West: Vacant Place of Gugulothu Malsoor.

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

PUBLIC NOTICE

All the public in general are here by informed that one **Smt. Devi reddy Rajyalaxmi, W/o. Venkat Reddy, R/o. Gudimalkapuram Village of Chintalapalam (Malla reddygudem) Mandal** is proposing to mortgage his / her owned schedule property in favour of **Shriram Finance Ltd., Huzurnagar Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Vacant place to an extent of 4840 Sq.Yards equivalent to 4065.6 Sq.Meters in Sy.No. 69/Aa2/2 of Gudimalkapuram Revenue Village situated at Gudimalkapuram Gram panchayat, Chintalapalem (Malla reddygudem) Mandal, Suryapet District and bounded by :-
North Land of Devireddy Rami Reddy
South: Land of Devireddy Venkat Reddy
East : House of Devireddy Venkat Reddy and R&B Road
West: Grampanchayat Bazar.

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

గురుకుల కళాశాలలో అడ్మిషన్లు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెరువుగట్టులో గల సాంఘిక సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాల నకిరేకల్ (ప్రస్తుతం చెర్వుగట్టు) యందు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం "యం.పి.సి () గ్రూప్ నందు 40 సీట్లుఖాళీలను భర్తీ చేయుటకు గాను స్పాట్ కౌన్సిలింగ్ ఈనెల 24న కళాశాలలో నిర్వహించ "నున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ మధుకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు మార్చి -2024 హాజరై, ఉత్తీర్ణులై ఉండాలని, వార్షిక ఆదాయం పోలు 2,00,000(అర్బన్ ప్రాంతం),1,50,000 (రూరల్ ప్రాంతాలకలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ నెల 24న ఉదయం 9:00 గంటలకు స్పాట్ అడ్మీషన్ పొందవచ్చు అని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 7995010663, 7799573366 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

PUBLIC NOTICE

All the public in general are here by informed that one **Smt. Ramavath Lalitha, W/o.Mangtha Nayak @ Mangtha, R/o. Rollabanda Thanda H/o. Vatti Khammam pahad Village of Chivemla Mandal** proposing to mortgage his / her owned schedule property in faovur of **Shriram Finance Ltd., Suryapet Branch** towards collateral security for obtaining loan. If any body has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within 5 Days with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 1-74 (Assessment No. 74) to an extent of 484 Sq. Yards equivalent to 404.67 Sq.Meters having RCC Plinth area 150 Sft situated at Rollabanda Thanda Grampanchayat of Chivemla Mandal, Suryapet District and bounded by :-
North: House of Banothu Laskar
South: House of Ramavath Ravi
East : 15 Feet Road
West : Vacant place of Banothu Chinni.

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

'గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యం'

నవతెలంగాణ-పెన్‌పహాడ్



వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం అవసరమని గడ్డిపల్లి కెవికె ప్రోగ్రాం అసిస్టెంట్,రావే ఇన్‌చార్జ్ ఎ నరేష్ అన్నారు. మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో లయోలా అకాడమీ సికింద్రాబాద్ కి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గురువారం నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ ద్వారా అధ్యయనం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి మరియు గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న మొదలగు విధానాల అంశాలపై, పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహనా కల్పించారు. అదేవిధంగా రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మురళి, రైతులు సైదిరెడ్డి, నాగిరెడ్డి దామోదర్, బహదూర్ రెడ్డి, కేశవ్, జానకిరాములు, మహేందర్ మరియు 17 మంది రైతులు, వ్యవసాయ డిగ్రీ విద్యార్థినిలు లిఖిత, శ్రీజ, అశ్రుత, శ్రావణి, లక్ష్మీ, హరణి, అఖిల, తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ చట్ట విరుద్ధం'

నవతెలంగాణ-చింతపల్లి

ఎస్సీ వర్గీకరణ చట్ట విరుద్ధమని మాల మానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య అన్నారు.గురువారం చింతపల్లి మండలంలోని గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్ట విరుద్ధమని ఎస్సీ ఉపకలాల్లో 57 ఉపకులాలు ఉన్నాయని, ఏబిసిడి వర్గీకరణ సరికాదని, సుప్రీంకోర్టు కూడా దానికి అనుమతి ఎలా ఇచ్చిందని ఎస్సీ వర్గీకరణలతో మాలకు తీవ్ర నష్టం వాటిలో తుందని వారన్నారు. రిజర్వేషన్లు చాలా రిజర్వేషన్లు కోల్పోతారని, తక్కువ జనాభా ఉన్నటువంటి మాలలు ఎస్సీ వర్గీకరణతో రిజర్వేషన్ కోల్పోతే మాల సామాజిక వర్గం రోడ్డుపై పడుతుందని వారన్నారు. అసలు ఎస్సీ వర్గీకరణ న్యాయమైందా కాదా.. అన్న ఆలోచన లేకుండా ఇలా ఎస్సీ వర్గీకరణ చేపడతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారత్ బంద్ కు సంపూర్ణమైన మద్దతు తెలిపారు. స్వచ్ఛందంగా వ్యాపారస్తులు, షాపులను బందు చేశారు. ఎస్ ఎస్ సి వర్గీకరణ అమలు చేయకుండా రద్దు చేయాలని వారు కోరారు.

ఐఐహెచ్‌టీపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నల్లగొండ క్లాక్‌టవర్

పట్టణకేంద్రంలో పద్మనగర్‌లో చేనేత జౌళి శాఖ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూషన్ హ్యాండ్లూమ్ టెక్నాల్స్ (IIHT) కోర్స్‌లో పదవ తరగతి ఉత్తీర్ణులైన వవారు చేరడానికి అవకాశాల గురించి జరిగిన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర చేనేత జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ పి వెంకటేశం జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారక్ ,తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ,తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,పద్మ నగర్ ఏరియా అధ్యక్షులు గంజి నాగరాజు ,గారు జౌళి శాఖ డివో ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణానికి 20 లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో మంజూరు చేయడం అభినందనీయమని కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్యాలయం 50 సంవత్సరాల క్రితం నిర్మించినది అని, అది ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది అన్నారు. వర్షపు నీటితో గదుల వున్న కంప్యూటర్స్ సోలార్ సిస్టం మిగతా పరికరాలు కూడా తడిసిపోతున్నాయి అని ఆయన అన్నారు. త్వరగా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మించాలి అని అధికారులను కోరారు. వారివంత గ్రామస్తులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

' భూమిని పట్టా చేయకుండా ఇబ్బంది పెడుతున్న వ్యక్తి పై చర్య తీసుకోవాలి'

నవతెలంగాణ-మద్దిరాల

45ఏండ్ల క్రితం స్వంత గ్రామ రైతు రావుల వీరారెడ్డి వద్ద తన తండ్రి కుందూరు అమృత రెడ్డి కొనుగోలు చేసిన భూమిని నేటి వరకు తమకు పట్టా చేయకుండా ఇబ్బందికి గురి చేస్తూ తనపై చెడు ప్రచారం చేస్తూ తనను మానసికంగా ఇబ్బంది పెడుతున్న వ్యక్తి రావుల నరసిహ రెడ్డి పై అధికారులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధిత రైతు మాజీ సర్పంచులు పోరం అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తన తండ్రి కుందూరు అమృతారెడ్డి సూర్యాపేట - దంతాలపల్లి ఆర్అండ్‌బీ రోడ్డు ఏర్పడ్డ తర్వాత మండల పరిధిలోని కుంటపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 34 లో ఉండబడిన 2 ఎకరాల ఎనమిది గుంటల భూమిని రావుల వీరారెడ్డి వద్ద కొనుగోలు చేశాడన్నారు. వీరా రెడ్డి కుమారుడు నరసింహ రెడ్డి తనకు కొన్నేండ్లుగా పట్టా చేస్తా అని నమ్మ బలికి అప్పుడు ఉన్న విఆర్ఓ ను నమ్మించి రికార్డుల్లో ఇరువై ఐదు గుంటల భూమి రోడ్డు వెడల్పు లో పోయినట్లు చూపించి మోసం చేశారన్నారు.అధికారులు వెంటనే స్పందించి తన తండ్రి కొనుగోలు చేసిన భూమిని పూర్తి స్థాయి లో సర్వే చేసి తన భూమికి తనకు పట్టా చేయాలని కోరారు. తహశీల్దార్‌ను వివరణ కోరగా రికార్డులను పరిశీలించి పక్క రైతుల వాంగ్మూలం తీసుకొని న్యాయం చేస్తామని తెలిపారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మధు యాదవ్

నవతెలంగాణ-చింతపల్లి



మండలంలోని నెల్వలపల్లి గ్రామానికి చెందిన గొడ్డటి మధు యాదవ్‌ను ఈ నెల 20 న నిర్వహించిన సమావేశంలో బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా మధు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగుల పక్షాన, విద్యార్థుల పక్షాన ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్ , బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి , చెనమోని రాములుకు కృతజ్ఞతలు తెలిపారు.

'మందకృష్ణ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి'

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

హైదరాబాదులో నిర్వహించిన జర్నలిస్టులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, మాల సామాజికవర్గాన్ని ఉద్దేశించి మేధావివర్గం, రాజకీయ నాయకుల్లో మనువాదుల సంఖ్య ఎక్కువ అయ్యిందన్న వ్యాఖ్యలను చేయడం సరికాదని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలీబ్ రోషన్ విమర్శించారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మందకృష్ణ మాదిగల వ్యాఖ్యాలను ఖండించారు. కుల ప్రయోజనాల కోసం మీరు చేసే పోరాటం ఫలించాలనే ప్రక్రియలో మాల సామాజికవర్గాన్ని, మేధావివర్గాన్ని, రాజకీయ నాయకుల్ని అవమానపరుస్తు, అగౌరవపరుస్తూ మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలన్నారు.